


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శనివారం 26 జులై 2025 పేజీలు 8


## అర్హులకు "ఇందిరమ్మ ఇండ్లు"

# అందేనా..?



- లీడర్ల చేతిలో ఇందిరమ్మ ఇండ్ల పంపకాలు
- అర్హులుగా ఉన్నా పేదలకు అన్యాయమే
- ఇందిరమ్మ ఇండ్లు జాబితాలో రాజకీయ జోక్యం
- నిజమైన పేదలకు సొంతింటి కళ నెరవేరుతుందా ?

**గద్వాలటౌన్ మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలం దరికీ సొంతిల్లు అందించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన నిరుపేదలకు ఇంటినిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందించనుంది. ఈ పథకంలో భాగంగా ఇంటి స్థలం ఉన్న వారికి ఐదు లక్షలు రూపాయలు సాయం అందుతుంది. పేదకుటుం బాలు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులను మొదటగా ఈ పథకానికి ప్రభుత్వం అర్హులుగా గుర్తించింది. అయితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయడానికి ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. ప్రతి నియోజకవర్గ, మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించింది. ఇప్పటికే జోగులాంబ గద్వాల జిల్లాలో ఉన్న పలు ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల కమిటీల ద్వారా లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం చేపట్టగా ఈ పథకం ద్వారా ఇండ్లు పొందిన లబ్ధిదారుల జాబితాను విడుదల చేసింది. జిల్లా వ్యాప్తంగా లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణ మంజూరు పత్రాలను సైతం అందజేశారు. పలు ప్రాంతాల్లో ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభమ య్యాయి. జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా పలువురికి ఇందిరమ్మ ఇండ్లు రాలేదని బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఇందిరమ్మ ఇండ్ల జాబితాపై ఆరోపణలు :** కష్టపడి కూలీ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని అధికారులు వచ్చి సర్వే చేపట్టి సొంత ఇంటి జాగా ఉందని తెలుసుకున్నాకే మొదటి లిస్టులో పేరు ప్రవేశపెట్టారని, అయినా తమకు ఇండ్లు ఎందుకు కేటాయించడం లేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు ఇండ్లు కేటాయించాలని లబ్ధిదారులు కోరుతున్నారు. ఈ ప్రాంతంలో అర్హులకు కాకుండా సొంతిల్లు ఉన్నవారికే ఇండ్లు వచ్చాయని, అధికారులకు ఇది కనిపించడం లేదా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు నిజమైన లబ్ధిదారులను గుర్తించి ఇండ్లు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తున్నారు. జోగులాంబ మిగతా 2లో



**ఏ ప్రభుత్వం నుండి మాకు సాయం అందలేదు.** మాకు 20 సంవత్సరాల నుండి ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం నుండి మా కుటుంబానికి సాయం అందలేదు. కూలీ పనులు చేసుకుంటూ జీవనోపాధి గడుపుతు న్నాం. మా గ్రామంలో అర్హత ఉన్నవారికి కాకుండా అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారు. అధికారులను అడిగితే మా చేతిలో ఏమీ లేదని సమాధానం ఇస్తున్నారు.

*– బోయ ఈరమ్మ. నేతివానిపల్లి గ్రామం, మల్దకల్ మండలం.*



**మట్టి మిద్దెలో నివసిస్తున్నాం..** గతంలో ఎప్పుడు కూడా మాకు ప్రభుత్వం నుంచి ఇల్లు మంజూరు కాలేదు. ఈ ప్రభుత్వంలోనైనా ఇల్లు మంజూరు అవుతుందని అనుకున్నాం కానీ మా కళ కలగానే మిగిలిపోయింది. ఒకవైపు ముసురు వర్షాలకు మట్టి మిద్దెలు తడిసి వర్షపు నీరు ఇంటిలోపడికి వస్తున్నాయి. ఎప్పుడు కూలిపోతుందో అన్న భయంతో జీవిస్తున్నాం. ప్రభుత్వం ఇప్పటికైనా ఇల్లు మంజూరు చేయాలని కోరుతున్నాం.

*– బి.రాము. నీలహళ్లి గ్రామం, ధరూర్ మండలం.*

## మహిళల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం

**– శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్**



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** ధరూర్ మండల కేంద్రంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి,రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం మహిళల ఆర్థిక, సామాజిక, సాధికారతకే ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఇందిరా మహిళాశక్తి సంబరాల్లో భాగంగా వడ్డీలేని రుణాల పంపిణీ జరుగుతుందని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూత అందిస్తోందని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ప్రమాద భీమా,రుణ భీమా కల్పనతో పాటు మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సులు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి, పాఠశాల నిర్వహణ, క్యాంటీన్లు,పెట్రోల్ బంకుల నిర్వహణ, స్కూల్ యూనిఫామ్‌ల తయారీ,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ పనులు మహిళలకే అప్పగిస్తూ, వారికి ఉపాధిని కల్పిస్తున్నామని తెలిపారు. మహిళలు అందరూ తమలోని శక్తి,నైపుణ్యాలను, కళలను, సృజనాత్మకతను వెలికి తీసి అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, అన్ని రంగాల్లో రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.రేషన్ కార్డుల ద్వారా ఉచిత సన్నబియ్యం పంపిణీతో పాటు, సంక్షేమ ఫలాలు అందరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ధరూర్ మండలం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్నదని, వ్యవసాయానికి నీటి కాలువలు, త్రాగునీటి సదుపాయాలు,రోడ్లు, విద్యాభివృద్ధిపై కృషి జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. ధరూర్ మండలంలో 632 మహిళా సంఘాల్లో 7000 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని, ఇంకా అనేక మంది మహిళలు సంఘాల్లో సభ్యులుగా చేరాలని సూచించారు. మహిళా సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలు,ఉపాధి అవకాశాలు,వడ్ల కొనుగోలు, యూనిఫామ్ స్టిచింగ్ వంటి పథకాలు అమలవుతున్నా యని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు కూడా ఈ మండలానికి 800 మంది అరులైన వారికి మంజూరు చేసినట్లు తెలిపారు. లబ్ధిదారులు త్వరగా పనులను ప్రారంభించి నిర్మాణం చేసుకోవాలని అన్నారు. రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో భాగంగా మహిళల కోసం ప్రభుత్వం మిగతా 2లో

## యువత ఆత్మస్థైర్యాన్ని కలిగి ఉండాలి

- నేటి డిజిటల్ యుగంలో యువత నైపుణ్యతను అధికమించాలి
- ఎమ్మెల్యే కూచ్చుకుళ్ళ రాజేష్ రెడ్డి



**నాగర్‌కర్నూల్ రూరల్ మేజర్‌న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీపంలో శుక్రవారం శుభం డిజిటల్ ఈ – సేవ మరియు సిఎస్‌సి కామన్ సర్వీసెస్ సెంటర్‌ను ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి సమాజానికి యువ వికాసమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఉద్యోగమే ఆధారం కాదు నైపుణ్యత కలిగి ఉంటే ఏ రంగంలో అయినా రాణించవచ్చు అని. నేటి డిజిటల్ యుగంలో ఏఐచార్జి జిపిటి లాంటి క్రియేటివిటీ సాధారణ మానవుడి క్రియేటివిటీ తప్ప మరొకటి కాదు ఇలాంటి క్రియేటివిటీ ప్రపంచ అభివృద్ధి లో భాగంగా దేశ నవ నిర్మాణమే లక్ష్యం గా నేటి యువత నిరంతరంగా అన్వేషణలు జరగాలని అందుకు ప్రభుత్వ ప్రోత్సహం అనునిత్యం అండగా తోడుగా ఉంటుందని అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఒక నూతన ఉత్తేజంతో వరవడి సృష్టిస్తూ డిజిటలైజేషన్ ఆన్లైన్ సర్వీస్ ప్రతి ఒక్కరికి అందుబాటులోకి తీసుకు వస్తున్న యువతని నేటి సమాజం కూడా ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా మార్కెట్ చైర్మన్ రమణ రావు, స్థానిక మున్సిపల్ మాజీ కౌన్సిలర్ జక్క రాజు, కావలి శ్రీనివాసులు, సాలె శ్రీను, సింహయ్య, సుల్తాన్, మేనేజర్ శివ, మండల అధ్యక్షులు హరికృష్ణ ముదిరాజ్, మరియ అశోక్ ముదిరాజ్, వినయ్ ముదిరాజ్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఈనెల 27 నుండి 4వ విడత యోగా శిక్షణ తరగతులు

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** ఈనెల 27 నుండి ప్రముఖ యోగా శిక్షకులు శివానంద స్వామి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నాలుగో విడత శిక్షణ కార్యక్ర మాలను ప్రారంభిస్తున్నట్లు మాజీ కౌన్సిలర్ బాదం సునీత నరేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు విడతలుగా ఇటీవల సుమారు 1500 మంది కి పైగా శిక్షణ తీసుకోవడం జరిగిందని తెలిపారు. యోగాను అభ్యసించ డం ద్వారా అధిక బరువు తగ్గడంతో పాటు దీర్ఘకాలిక వ్యాధులను తగ్గించుకోవ చ్చని వివరించారు. శిక్షణా తరగతులను జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ డిఎస్పి శ్రీనివాస్ యాదవ్ సహకారంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సాయం త్రం 6 గంటలకు ప్రారంభమయ్యే ఈకార్యక్రమాన్ని రామ్‌నగర్‌కాలనీలోని టీటీడీ కల్యా ణ మండపంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు అనారోగ్యంతో బాధ పడేవారు యోగా శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని పదిరోజులపాటు శిక్ష ణ ఇవ్వడం జరుగుతుందని ఉదయం 5:30 నుండి 7:00 వరకు సా యంత్రం 6 గంటల నుండి 7గంటల 30 నిమిషాల వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

## నేడు పేటలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పర్యటన



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణ పేట జిల్లాలో మొదటి సారిగా భాధ్యతలు తీసుకున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అదేవిధంగా పార్లమెం టు సభ్యురాలు డికె అరుణమ్మ శనివారం మధ్యాహ్నం 3 గంటలకు మెట్రో పంక్షన్ హాల్ లో పార్టీ కార్యకర్తల సమావేశన్ని కి వస్తున్నారని జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ ప్రకటనలో పేర్కొన్నారు. సత్య యాదవ్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి మండలం నుండి పార్టీ కార్యకర్తలు తప్పకుండా హాజరు కావాలన్నారు.

## సీసీ కెమెరాలకు అలారం ఏర్పాటు చేసుకోవాలి

### - డీఎస్పీ సాయి రెడ్డి వెంకట్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** సీసీ కెమెరాలకు అలారం ఏర్పాటు చేసుకోవాలని కల్వకుర్తి డిఎస్పి సాయిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ ఆదేశాల మేరకు శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని బ్యాంక్ మేనేజర్లకు, గోల్డ్ షాపు ఒనర్లకు, ఫైనాన్స్, పాన్ బ్రోకర్ లకు, కిరాణం యజమానులతో సమావేశం ఏర్పాటు చేశారు. దొంగతనాల నివారణకు తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని డీఎస్పీ సూచించారు, సీసీ కెమెరాలతో పాటు అలారం వచ్చే విధంగా కెమెరాలను అమర్చుకోవాలని డిఎస్పి చెప్పారు, సెక్యూరిటీ గార్డ్ కూడా ఉండే విధంగా చూసుకోవాలని డీఎస్పీ తెలిపారు, ఈ సమావేశంలో కల్వకుర్తి సీఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి, బ్యాంకు మేనేజర్లు, వ్యాపారస్తులు, తదితరులు ఉన్నారు.

## డిల్లిలో ఓబీసీ లీడర్షిప్ బాగిదారి న్యాయ సమ్మేళనం



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** శుక్రవారం రోజు ఢిల్లీ లోని, తల్కతోరా స్టేడియంలో జరగుతున్న కాంగ్రెస్ ఓబిసి లీడర్‌షిప్ భాగీదారి న్యాయ్ సమ్మేళన్ కార్యక్రమంలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఎంపీ రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల కాంగ్రెస్ ఓబిసి అధ్యక్షులు, వారితో పాటు ఈ కార్యక్రమానికి ఢిల్లీ పిలుపుమేరకు దేవరకద్రకు చెంది ముదిరాజు సంఘం రాష్ట్ర ఓబీసీ వైస్ చైర్మన్ టిసి శ్రీనివాసులు. ముఖ్య అతిథిగా వెళ్లడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ కు గుర్రై ఆవు మృతి



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అవుసలోని పల్లి గ్రామానికి చెందిన వడ్డేమాన్ గోపాల్ రెడ్డి అనే రైతుకు చెందిన గర్భిణి ఆవు శుక్రవారం మధ్యాహ్న సమయంలో గ్రామానికి చెందిన భద్రయ్య బీడుభూమిలో మేతమేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంటు తీగను తాకి అక్కడికక్కడే మృతి చెందింది. 65,000 విలువ చేసే ఆవు మృతి చెందడంతో ప్రభుత్వం తమని ఆదుకోవాలని రైతు గోపాల్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

## వ్యక్తిగత పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం : వైద్యాధికారి శిరీష

**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** ప్రతిఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించినప్పుడే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవిస్తారని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు శిరీష తెలిపారు. మండలకేంద్రంలో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు శిరీష ఆధ్వర్యంలో డ్రైడే కార్యక్రమాన్నీ నిర్వహించారు ఈ సందర్భంగా వైద్య అధికారి వార్డులలో సందర్శించారు ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే రోగాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే వ్యాధులు దరిచేరవని ఆమె తెలిపారు. భోజనం చేసేముందు తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలన్నారు.నీటి నిల్వ ఉన్నచోట పెట్రోల్, కిరోసిన్, చల్లితే దోమల ఉత్పత్తిని నాశనం చేయవచ్చన్నారు. వేడి చేసిన నీటిని, ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలన్నారు.



ఎవరైనా అనారోగ్యాల పాలైతే వెంటనే డాక్టర్ ను సంప్రదించాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో పిహెచ్ఎన్ శోభ రాణి, ఏఎన్ఎం పద్మావతి , ఆశా వర్కర్లు ,ఆరోగ్య సిబ్బంది, పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

### - పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం - బిజెపి కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జ్ బంటు రమేష్



మద్దూర్ మేజర్ న్యూస్: రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని, బిజెపి పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జ్ బంటు రమేష్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నారాయణపేట జిల్లా మద్దూర్ పట్టణ కేంద్రంలో ఉన్నా షా గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యకర్త సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను, అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి, ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని కార్యకర్తలకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలోనికి తీసుకెళ్లాలని కార్యకర్తలకు తెలిపారు. రాబోయే స్థానిక సమస్త ఎన్నికల్లో ప్రతి బిజెపి కార్యకర్త సైనికుల పనిచేయాలని, అన్నారు. అభ్యర్థులు ఎవరైనా సరే మీరు ఎన్నుకొని, అభ్యర్థి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని, పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కార్యకర్తలు కష్టపడి పని చేస్తే, విజయం బిజెపి పార్టీ దేనని, ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సిపిరి వెంకటయ్య, మండల అధ్యక్షుడు శంకర్, కొత్తపల్లి మండల అధ్యక్షుడు కేశవరెడ్డి, జిల్లా కార్యదర్శి గోపాల్ రావు, జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అబ్దుల్ నబీ, మండల ప్రధాన కార్యదర్శి రవికుమార్, రాజశేఖర్, సుధాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రాములు, మండల నాయకులు, వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

కొత్తగా ధరూర్ మండలానికి 600 పైగా రేషన్‌కార్డులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డు దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరికి పరిష్కారం కల్పించబడుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాపాలనలో తీసుకున్న ప్రతి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా,ఉచిత బస్సు ప్రయాణం, మహిళలకు పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్లు వంటి పథకాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియో గపరచుకోవాలని, తమ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకో వడంతో పాటు కుటుంబాలు అభివృద్ధి, సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులకు రూ.4.70 కోట్ల బ్యాంకు రుణాల చెక్కు,రూ. 49.41 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కు,నాలుగురు మహిళా సభ్యురాలు మరణిస్తే వారి కుటుంబానికి బీమా చెక్కులను, లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్‌తో కలిసి శాసనసభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల హనుమంతు,మహిళా సంఘాల సభ్యులు, మహిళలు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అర్హులకు “ఇందిరమ్మ ఇండ్లు”అందేనా..?

(మొదటిపేజీ తరువాయి)

గద్వాల జిల్లాలోని గట్టు,ధరూర్, మల్దకల్,కె.టి. దొడ్డి,గద్వాల మండలాల్లో నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు పేదలకు సొంతింటి కళ కలగానే మిగిలి పోతుందని, నిజమైన అర్హులకు కాకుండా రాజకీయ అండదండలు ఉన్నవారికే ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి. ఇందిరమ్మ ఇండ్లకు పలు దరఖాస్తులు రాగా, మొదటి లిస్టులో ఉన్నవారికి మాత్రమే ఇండ్లు మంజూరు చేశారు. మిగిలిన వారికి రెండో విడతలో వస్తాయని అధికారులు చెబుతున్నారు. తొలుత మంజూరైన వారిలో కొందరు లబ్ధిదారులు స్వంత ఖర్చులతో నిర్మాణ పనులు ప్రారంభించారు.

**నిజమైన అర్హులకు సాయం అందేనా...** ఇందిరమ్మ ఇంటికోసం దరఖాస్తు చేసుకున్నా ఇళ్లు మంజూరు కాకపోవడంతో లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూరిగుడిసెలో బతుకుతున్న పేదలకు ఇందిరమ్మ ఇల్లు రాలేదని, అధికారులను అడిగితే రెండో విడతలో వస్తదని చెబుతున్నారని, పేదలకు నిజమైన అర్హులకు రాష్ట్ర ప్రభుత్వ సాయం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నోటీస్ బోర్డ్ పై పెట్టని ఇందిరమ్మ ఇండ్ల తుది జాబితా...** రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల జాబితాను గ్రామాలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల జాబితాను గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర అధికారులు వాటికి సంభందించిన పేర్లు మాత్రం నోటీస్ బోర్డుపై పెట్టడం లేదు. ఎవరెవరికి మంజూరు అయ్యాయో పేర్లు తెలపాలని అధికారులను అడిగితే నిర్లక్ష్యపు సమాధానం చెబుతూ చేతులు దులుపుకుంటూ దాటవేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి.



**ఇందిరమ్మ ఇల్లు వస్తే కట్టుకుంటాం...** కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని నమ్మకంతో ఉన్నాం. ఇప్పుడేమో మీకు రెండోవిడతలో ఇళు వస్తది అని చెప్తున్నరు. మేము గుడిసెలోనే ఉంటున్నం. కనీసం ఇల్లు అయినా మంజూరైతదనుకుంటే అదికూడా ఈ ప్రభుత్వం మంజూరు చేస్తలేదు. ఇల్లు మంజూరు చేస్తే కొత్త ఇల్లు కట్టుకోవడానికి సిద్ధంగా ఉన్నాం.

***- సునీత. ధ్యాగదొడ్డి గ్రామం, ధరూర్ మండలం.***



**పూరి గుడిసెలోనే జీవనం..** గతం నుంచి నేను పూరిగుడిసెలోనే జీవనం కొనసాగిస్తున్న. నేను ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇంటికి దరఖాస్తు చేసుకున్నప్పటికీ నేను అర్హుడిగా ఇల్లు మంజూరైనట్టు ఏ అధికారి తమకు చెప్పడం లేదు. అధికారులు ఇంటికి వచ్చి ఫొటోలు తీసుకొన్నారే తప్పా ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇల్లు రాలేదు.

***- కోతి రాజు, దాసరిపల్లె గ్రామం, మల్దకల్ మండలం.***

## సూర్యచంద్ర పౌండేషన్ ఆధ్వర్యంలో కట్ట మైసమ్మ ఆలయానికి నగదు వితరణ

**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో చెరువు కట్ట దగ్గర ఉన్న కట్ట మైసమ్మ తల్లి దేవాలయ పున్ననిర్మాణ విగ్రహ ప్రతిష్టాపనకు స్వచ్ఛందంగా సూర్యచంద్ర ఫౌండేషన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి 24000 వేల రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది.



## ఈ నెల 31న గురువారం ఉచితకంటి ఆపరేషన్ శిబిరం



**నాగర్‌కర్నూల్ రూరల్ మేజర్‌న్యూస్:** జిల్లావైద్య ఆరోగ్యశాఖ,జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ వారి ఆధ్వర్యంలో ఈనెల 31న గురువారం ఉదయం 9నుండి 11గంటల వరకు ఉచిత కంటి చికిత్స శిబిరము నిర్వహిస్తున్నట్లు నాగర్‌కర్నూలు ఆప్తాలమిక్ అధికారి కొత్త బాలాజీ తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనంలోని గది నెంబర్ 102లో కంటి శిబిరం ఉదయం 9నుండి 11గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరంలో రోగులకు ప్రత్యేక కంటి పరీక్షలు,సాధారణ పరీక్షలు నిర్వహించి, అందులో అవసరమైన వారికి, క్యాటరాక్టు పొర గల వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు మహబూబ్ నగర్ ఏనుగొండ లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రిలో నిర్వహించ నున్నట్లు తెలిపారు. రోగులకు ప్రత్యేక అంబులెన్స్ ద్వార ఏనుగొండకు పంపనున్నట్లు తెలిపారు.రోగులు ముందుగా బి.పి,షుగర్ పరీక్షలు చేసుక్కొని రిపోర్టు వెంట తెచ్చుకోవాలని తెలిపారు.ఈ ప్రాంత రోగులు ఆధార్ కార్డు,రేషన్ కార్డు,ఓటర్ కార్డు,ఏదేని గుర్తింపు కార్డు అయన జిరాక్స్ కాపీ,ఫోన్ నెంబర్‌ని తమ వెంట తెచ్చుకోవాలని తెలిపారు వివరాలకు 9440876556, 7386940480లో సంప్రదించాలన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### - లింగాల ప్రభుత్వ వైద్యధికారి డాక్టర్ స్నేహ



**లింగాల, మేజర్ న్యూస్:** వర్షాకాలంలో సాధారణంగా వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని లింగాల ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ స్నేహ అన్నారు. శుక్రవారం లింగాల మండల కేంద్రంలో బిసి బాలుర వసతి గృహంలో సీజనల్ వ్యాధుల నిర్మూలన– తీసుకోవలసిన జాగ్రత్త చర్యలపై అవగాహన కార్యక్రమం అదే విధంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు సీజనల్ వ్యాధులబారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వర్షాకాలంలో దోమలు వృద్ధి చెంది డెంగీ, మలేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ప్లాస్టిక్ డబ్బాలు, కొబ్బరి చిప్పలు, మురుగు నీటి కాలువల్లో నీరు నిల్వ ఉండకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులు వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ ప్రతి రోజు స్నానం చేస్తూ, తరుచూ చేతులు శుభ్రం చేసుకోవడంతో సీజనల్ వ్యాధులకు అడ్డుకట్ట వేయవచ్చని సూచించారు. ఆరోగ్య విద్య పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. విద్యార్థులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి బాలుర వసతి గృహ అధికారి శివయ్య, హెల్త్ సూపర్వైజర్ శాంత, ఎంపీ హెచ్ డబ్ల్యు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్‌కు సొంత భవనం నిర్మించాలి

### -ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారా సింగ్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హాస్టల్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారా సింగ్ మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో బీసీ హాస్టల్ కు సొంత భవనం లేదని ,సొంత భవనం లేక విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు అద్దె భవనంలో రూములు సరిపోక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడుపుతున్న నేటికీ విద్యార్థులకు యూనిఫార్మ్ షూస్ ప్లేట్లు దుప్పట్లు ఇవ్వనటువంటి పరిస్థితి ఉందని తక్షణమే విద్యార్థులకు పంపిణీ చేయాలని అన్నారు ఈ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమారంగాన్ని అభివృద్ధి చేస్తున్నమని అన్ని వసతులు కల్పిస్తున్నామని మాయమాటలు చెప్పి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని సంక్షేమ హాస్టల్‌లో మౌలిక సదుపాయాలు కల్పించకుండా మాయ మాటలు చెప్పి రోజులు గడుపుతున్నారు తప్ప విద్యారంగాన్ని పట్టించుకునే స్థితిలో లేదన్నారు. తక్షణమే బీసీ హాస్టల్ కు సొంత భవనం నిర్మించాలని అన్నారు ఈ కార్యక్రమంలో అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులపై వేటు ఇందిరమ్మ లబ్ధిదారులకు వరమా? శాపమా?

### - ఇందిరమ్మ కమిటీ సభ్యులు, హౌసింగ్ అధికారులకు సస్పెండ్‌లో మినహాయింపు ఎందుకు?
### - అందరి మధ్యలో పంచాయతీ కార్యదర్శులను బలి చేయడం ఎంతవరకు సమంజసం
### - ఆందోళనలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు - ఇలాగైతే ప్రభుత్వానికి ఇబ్బందులు తప్పవని అభిప్రాయం





**బిజినాపల్లి మేజర్‌న్యూస్:** లిగత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో పేదోడు గూడు లేక నానా ఇబ్బందులను ఎదుర్కొన్నారు కొత్త ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన సంవత్సరం తర్వాత పేదవారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశారు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు రోజుకో మాట పూటకు ఓ నిబంధనలతో ఇందిరమ్మ లబ్ధిదారులు అధికారులు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటు న్నారు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అవకతవకలు జరిగాయని అందుకు పంచాయతీ కార్యదర్శులదే బాధ్యతని కార్యదర్శులను సస్పెండ్ చేయడం ఇందిరమ్మ లబ్ధిదారులకు వరమా? శాపమా? అని ఇందిరమ్మ లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు నిజానికి నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసి ప్రొజెడింగులు సైతం అందజేశారు వచ్చిన తర్వాతే ఇందిరమ్మ కమిటీ సభ్యులు హౌసింగ్ అధికారులు పంచాయతీ కార్యదర్శులు కలిసి ఇళ్లకు ముగ్గులు పోశారు ఇందులో పంచాయతీ కార్యదర్శుల ను బాధ్యులను చేయడం ఎంతవరకు సమంజసం అని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు అంటున్నారు నిజంగా ఏదైనా అవినీతి జరిగితే ఇందులో ముగ్గురి పాత్ర ఇందిరమ్మ కమిటీ సభ్యులు హౌసింగ్ డిపార్ట్మెంట్ పంచాయతీ కార్యదర్శి ఉంటుంది కానీ కార్యదర్శులను బాధ్యులను చేస్తూ వారిని సస్పెండ్ చేయడం సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి ఇలాగైతే ప్రభుత్వానికి ఇబ్బందులు తప్పవని ఏ గ్రామాలలో ఆయన అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించలేరని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మొదట ప్రభుత్వం లబ్ధిదారులు 400 ఎస్ఎఫ్‌టి కంటే తక్కువగా లేకుండా ఎంతవరకైనా ఏ ఏ రకమైన డిజైన్ పెట్టుకొని లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోవచ్చు అని తెలిపిన ప్రభుత్వం కొద్దిరోజుల్లోనే మాట మార్చి 600 ఎస్ఎఫ్‌టి కంటే మించకూడదు అంటూ నిబంధనలను మార్చడం లబ్ధిదారులు అయోమయంలో పడిపోయారు లబ్ధిదారులు ముగ్గులు పోసుకొని ఇంటి నిర్మాణాలు ఇప్పుడిప్పుడే చేపడుతున్నారు. 600 ఎస్ఎఫ్‌టి కంటే ఎక్కువగా నిర్మాణం చేపడితే అలాంటి ఇంటికి అధికారులు బిల్లులు మంజూరు చేస్తే అప్పుడు వారి పైన చర్యలు తీసుకుంటే బాగుంటుందని అందరిలో ఒకరిగా పనిచేసి సస్పెండ్ కు గురైన పంచాయతీ కార్యదర్శులను విధుల్లోకి తీసుకుంటే బాగుంటుందని లబ్ధిదారులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం చేయూత పెన్షన్‌లన్ని తక్షణమే పెంచాలి

### - ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి టైగర్ జంగయ్య మాదిగ



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ 6000, మరియు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత, గీత,బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లను రూ.4000 పెంచాలని డిమాండ్ చేస్తూ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఆగస్టు 13 న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో పెన్షన్ దారుల మహాగర్జనను విజయవంతం చేయడం కోసం హైదరాబాదులో ఎల్బీ స్టేడియంలో జరిగే చేయూత పెన్షన్ దారుల మహా గర్జనకు తరలిరావాలని ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి నాయకులు అజ్జాపాగ లక్ష్మణ్ మాదిగ అన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ విగ్రహ ప్రాంగణంలో ఎంఆర్ పిఎస్, విహెచ్ పిఎస్ మరియు చేయూత పెన్షన్ దారుల ఎమ్మార్పీఎస్ నాయకులు దండు శ్రీనివాసులు మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టైగర్ జంగయ్య మాదిగ మాట్లాడుతూ " ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగల కోసమే ఏర్పడిన అనేక సామాజిక సమస్యల మీద పోరాటం చేస్తూ అన్ని వర్గాల ప్రజల పక్షాన నిలబడిందని అన్నారు.అందులో భాగంగానే ఆరోగ్యశ్రీపథకం, వికలాంగులు, వృద్ధులు, వితంతువులు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలని పోరాడి విజయం సాధించిందని అన్నారు.ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు,తెల్లరేషన్ కార్డులకు రూ 6 కిలోల బియ్యం పెంపు, మహిళ అత్యాచారాల నిరోధానికి 36 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ అక్ట్ పునరుద్ధరణ మొదలగు వాటి మీద పోరాడి పాలకుల మెడలు వంచి సాధించడం జరిగిందని అన్నారు.అదే విధంగా నేడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ.4000 నుండి రూ 6000 వరకు మరియు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లు రూ 2000 నుండి 4000 పెంచాలని కండరాల క్షీణత కలిగిన వారికి రూ 15000 పెన్షన్లు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టడం జరిగింది.పెన్షన్ దారులకు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి 19 నెలల గడిచినా నెరవేర్చకుండా ఘోరంగా మోసం చేయడం జరిగిందని అన్నారు. అన్ని రకాల చేయూత పెన్షన్ లను పెంచాలని డిమాండ్‌తో జరుగుతున్న ఉద్యమంలో భాగంగా ఆగస్టు 13నలో హైదరాబాదులో జరిగే చేయూత పెన్షన్ దారుల వనపర్తి జిల్లా వ్యాప్తంగా. ప్రతి గ్రామం నుండి మండలాల నుండి చేయూత పెన్షన్ దారులు స్వచ్ఛందంగా కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొమ్ము చెన్నకేశవులు మాదిగ, గాలింపు శ్రీను మాదిగ, సోంబాబు మాదిగ, గట్టుస్వామి మాదిగ, కృష్ణామాదిగ, జానకిరాముడు మాదిగ, మొలకలపల్లి పరషరాముడుమాదిగ, కిషోర్ మాదిగ, శివ మాదిగ ,మొగులన్న మాదిగ ,వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలో క్రమశిక్షణ ముఖ్యం

### - అపరిచిత వ్యక్తుల మాటలను నమ్మవద్దు
### - షీటీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు షీ టీం బృందం కొండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్,ఇవిటీజింగ్,పోక్సో,షీ టీమ్స్,యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు. షీటీం ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ భవిష్యత్ లక్ష్యాలను చేరాలని, ఎల్లప్పుడూ చదువు పై దృష్టి పెట్టాలని తెలిపారు. అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దని, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందని, మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, మహిళల భద్రతే మాకు ముఖ్యమన్నారు. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కాకుండా ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి సెల్‌ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిదని,సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దన్నారు. విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని షీటీమ్స్ హెల్ప్ లైన్ నెంబర్: 8712670312, డయల్ 100, మరియు వాట్సాప్ ద్వారా ఫిర్యాదుల నమోదు విధానంపై వివరించారు. ఈ కార్యక్రమంలో షీటీమ్స్ ఇంచార్జ్ ఎస్ఐ తేజస్విని, స్కూల్ ప్రధానోపాధ్యాయుడు నాగేష్, మరియు ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, షిటీం బృందం సభ్యులు పాల్గొన్నారు.

# ఈనెల 27వ తేదీన జిల్లాకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాక



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** డికె.బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ జిల్లాల పర్యటనలో భాగంగా నూతనంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్.రామచంద్రరావు నియామకం తర్వాత మొదటి సారిగా జోగులాంబ గద్వాల జిల్లాకు ఈనెల 27వ తేదీన రానున్నారని బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు అన్నారు. ఈ నెల 27వ తేదీ ఉదయం 9:30 ని"లకు డీకే బంగ్లాలో మీడియా సమావేశంలో పాల్గొంటారని అన్నారు. అనంతరం ఎస్ వి.ఈవెంట్ 10:00గంటలకు ఏర్పాటుచేసిన మేధావుల సదస్సు కార్యక్రమంలో పాల్గొంటారని, మరియు 10:30 ని"లకు బిజెపి కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారని జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు అన్నారు. ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ డికె. స్నిగ్ధా రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు మల్లెం దొడ్డి వెంకటేశ్వర రెడ్డి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్య రెడ్డి, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ నరసింహులు, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు అనిల్,మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి, శ్రీపాద రెడ్డి ,టి.శ్రీనివాసులు, బిజెపి నాయకులు తదితరులు ఉన్నారు.

# 2వ రోజు కొనసాగుతున్న కాంప్లెక్స్ సమావేశం



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని జడ్పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రాథమిక పాఠశాల స్థాయి సముదాయ సమావేశం మండల విద్యాధికారి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రెండవరోజు శుక్రవారం ప్రారంభమయ్యింది. వివిధ పాఠశాల నుంచి 50% ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారి ఎస్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ పాఠశాల వారీగా సమీక్ష చేస్తూ, గ్రంథాలయ నిర్వహణ ఏ విధంగా చేయాలి, విద్యార్థులకు పుస్తక పఠనం పై అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. గ్రంథాలయ పుస్తకాలు అన్ని పాఠశాల లకు అందచేశారు. అదేవిదంగా నారాయణపేట జిల్లాలోనే దామరగిద్ద మండలంలో వివిధ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని ఆయన అన్నారు. ఎఫ్ఎల్ఎన్‌లో నిర్వహించిన ప్రారంభ పరీక్షలు విద్యార్థుల స్థాయిని బట్టి వారికి తగిన శిక్షణ ఇవ్వాలని సూచించారు. జిఎచ్ఎం అన్నపూర్ణ, సత్యనారాయణలు ఎఫ్ఏసి జ్యోతి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం ఖచ్చితంగా రావాలని సూచించారు. తరగతి గది బోధనలో బోధనోపకరణాలు ఉపయోగిస్తూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని సూచించారు. రిసోర్స్ పర్సన్స్ జానకి రాములు, రమేష్, గీత, శంకరప్ప వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. సిఆర్‌పిలు మహిపాల్, రాములు, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి శిక్షణకు ఎంపికైన రఘురాం



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** నూతన జాతీయ విద్యా విధానం 2020 లో భాగంగా బోధన అభ్యసన పద్ధతులను సృజనాత్మకంగా మార్చేందుకు ఏర్పాటు చేసిన జాతీయ శిక్షణ కార్యక్రమానికి కల్వకుర్తి మండలం జీడిపల్లి తండా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు రఘురాం ఎంపికయ్యారు. ఆగస్టు 27 నుండి సెప్టెంబర్ 10 వరకు రాజస్థాన్ రాష్ట్రం ఉదయపూర్ లోని సిసిఆర్ టి లో జరగనున్న 15 రోజుల శిక్షణ కార్యక్రమానికి ఎంపికైనట్లు ఉపాధ్యాయుడు రఘురాం శుక్రవారం తెలిపారు. గత నెల హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి శిక్షణలో వినూత్న బోధనా పద్ధతులు, విద్యార్థుల హాజరు పెంచే సృజనాత్మక కార్యక్రమాలు, ప్రజల భాగస్వామ్యంతో పాఠశాల అభివృద్ధి, టీ ఎల్ ఎం వంటి అంశాల మీద పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించి నిపుణుల ప్రశంసలు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి పదిమంది ఎంపికకాగా నాగర్ కర్నూల్ జిల్లా నుండి ఇద్దరు ఉపాధ్యాయులు రఘురాం జీడిపల్లి తండా ప్రాథమిక పాఠశాల, గాజుల వెంకటేష్ ఉప్పునుంతల బాలుర ప్రాథమిక పాఠశాల ఎంపికయ్యారు. జాతీయస్థాయి వేదికపై ప్రతిభకు అవకాశం రావడం పట్ల ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులకు తోటి ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# ఇందిరా మహిళా శక్తి, రేషన్ కార్డు పంపిణీ

- రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక, సామాజిక, సాధికారతకే ప్రాధాన్యత ఇస్తోంది
- రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్
- మహిళల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి, రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా గద్వాల్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక,సామాజిక, సాధికారతకే ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా వడ్డీ లేని రుణాల పంపిణీ జరుగుతుందని చెప్పారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూత అందిస్తోందని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ప్రమాద భీమా, రుణ భీమా కల్పనతో పాటు మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సులు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి, పాఠశాల నిర్వహణ, క్యాంటీన్లు,పెట్రోల్ బంకుల నిర్వహణ, స్కూల్ యూనిఫామ్‌ల తయారీ,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ పనులు మహిళలకే అప్పగిస్తూ, వారికి ఉపాధిని కల్పిస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డుల ద్వారా ఉచిత సన్నబియ్యం పంపిణీతో పాటు, సంక్షేమ ఫలాలు అందరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ధరూర్ మండలం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్నదని, వ్యవసాయానికి నీటి కాలువలు, త్రాగునీటి సదుపాయాలు,రోడ్లు, విద్యాభివృద్ధిపై కృషి జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. ధరూర్ మండలంలో 632 మహిళా సంఘాల్లో 7000 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని,ఇంకా అనేక మంది మహిళలు సంఘాల్లో సభ్యులుగా చేరాలని సూచించారు. మహిళా సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలు,ఉపాధి అవకాశాలు,వడ్ల కొనుగోలు, యూనిఫామ్ స్టిచింగ్ వంటి పథకాలు అమలవుతున్నాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు కూడా ఈ మండలానికి 800 మంది అరులైన వారికి మంజూరు చేసినట్లు తెలిపారు. లబ్ధిదారులు త్వరగా పనులను ప్రారంభించి నిర్మాణం చేసుకోవాలని అన్నారు. రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో భాగంగా మహిళల కోసం ప్రభుత్వం కొత్తగా ధరూర్ మండలానికి 600 పైగా రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.రేషన్ కార్డు దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరికి పరిష్కారం కల్పించబడుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాపాలనలో తీసుకున్న ప్రతి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ,ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా,ఉచిత బస్సు ప్రయాణం, మహిళలకు పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్లు వంటి పథకాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగపరచుకోవాలని, తమ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవడంతో పాటు కుటుంబాలు అభివృద్ధి, సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులకు రూ.4.70 కోట్ల బ్యాంకు రుణాల చెక్కు,రూ. 49.41 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కు,నాలుగురు మహిళా సభ్యరాలు మరణిస్తే వారి కుటుంబానికి బీమా చెక్కులను, లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ తో కలిసి శాసనసభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు, మాజీ జడ్పీ చైర్మన్ బండారి జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి రమేష్ నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, డి.వై రామన్న, ఉరుకుందు, విజయ్ రెడ్డి, వీరన్న గౌడ్, శ్రీరాములు , భీమ్ రెడ్డి, రంగస్వామి, కర్రెప్ప, దర్శిలి ,హనుమంత్ రెడ్డి, హనుమంత్ , అంజి సాగర్, చెన్నారెడ్డి, ఈశ్వర్, బషీర్, గోవిందు, యువ నాయకులు పురుషోత్తం రెడ్డి కృష్ణ రెడ్డి, నరేష్ గౌడ్, అధికారులు, మహిళా సంఘం నాయకురాలు, నాయకులు జిల్లా పౌర సరఫరాల మహిళా సంఘాల సభ్యులు,మహిళలు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెక్కుల అందజేత



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోని రైతులకు సాగు నీరందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు శివకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం కింద భూములు కోల్పోయిన 36 మంది రైతులకు నష్ట పరిహారం చెక్కులను స్థానిక ఆర్డీఓ రామచంద్రనాయక్ తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా శివ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన రైతులకు దేశంలో ఎక్కడా ఇంత తక్కువ సమయంలో నష్టపరిహారం అందించలేదని, కానీ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రైతులకు ఇస్తున్న పరిహారాన్ని ఇంకా కొంత పెంచి ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డిని కలిసి విన్న విస్తానని, సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిహారం పెంచేందుకు ప్రయత్నం చేస్తానని ఆయన చెప్పారు. నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని పథకం పూర్తి చేయడానికి అందరూ సహకరించాలని ముఖ్యంగా భూములు కోల్పోయే రైతులు ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు.అనంతరం ఆర్డీఓ రామచంద్రనాయక్ మాట్లాడుతూ,నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు, ఇతర ఆస్తులు కోల్పోయిన ప్రతి ఒక్కరికి నష్టపరిహారం అందిస్తామని ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు. భూములు అందించిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా శుక్రవారం భూములు కోల్పోయిన దామరగిద్ద మండలం బాపన్ పల్లి గ్రామానికి చెందిన 21 మంది రైతులకు 59.99 లక్షల రూపాయల నష్టపరిహారం చెక్కులను, అలాగే నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామానికి చెందిన 15 మంది రైతులకు రూ.52.15 లక్షల చెక్కులను శివకుమార్‌రెడ్డి, ఆర్డీఓ అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, ఆర్డీఓ కార్యాలయ ఏ.వో. అనిల్ కుమార్, తహసిల్దార్లు తిరుపతయ్య, వెంకటేష్, సీనియర్ అసిస్టెంట్ మదన్ మోహన్, డీటీ బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# 27 న గ్రామ పాలన అధికారుల పరీక్ష - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** గ్రామ పాలన అధికారుల రెండవ దఫా పరీక్ష ఈ నెల 27 న నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. గ్రామ పాలన అధికారుల రెండవ దఫా పరీక్షను ఈ నెల 27 న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహించే పరీక్షకు 99 మంది అభ్యర్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. గ్రామ పాలన అధికారుల రెండవ దఫా నిర్వహించే పరీక్ష రాసే అభ్యర్థులు పాస్‌పోర్ట్ ఫోటోను నిర్ణీత స్థలంలో అతికించాలని, లేకుంటే, హాల్ టికెట్ అంగీకరించబడదని, పరీక్ష ప్రవేశంకు నిరాకరించడం జరుగుతుందని తెలిపారు. హాల్ టికెట్‌ను పరీక్షా కేంద్రం ప్రవేశ ద్వారం వద్ద , పరీక్షా హాలులో కూడా చూపించాలని, లేని పక్షంలో అభ్యర్థులు పరీక్ష రాయడానికి అనుమతించబడరని స్పష్టం చేశారు అంతేకాకుండా అభ్యర్థి నామినల్ రోల్స్‌లో అతికించడానికి పరీక్షా హాలులో ఒక పాస్ పోర్ట్ సైజు ఫోటోను సమర్పించాలని సూచించారు. పరీక్ష రాసే అభ్యర్థులు మొబైల్ ఫోన్లు, టాబ్లెట్లు, పెన్ డ్రైవ్‌లు, బ్లూటూత్ పరికరాలు వంటి ఎలక్ట్రానిక్ లేదా ఇతర గాడ్జెట్‌లను తమ వెంట తీసుకురావద్దని.,చేతి గడియారాలు, వాచ్ కాలిక్యులేటర్లు. లాగ్ టేబుళ్లు. పర్సులు. నోట్స్, చార్టులు, పేపర్లు లేదా రికార్డింగ్ పరికరాలు పరీక్ష కేంద్రం లోపలకి తీసుకు రావడానికి అనుమతి లేదని. అభ్యర్థులు, ముఖ్యంగా మహిళలు హ్యాండ్‌బ్యాగులు / జోలాస్ / పౌచ్‌లు మొదలైన వాటిని తీసుకుని పరీక్షకు రాకూడదని సూచించారు. అభ్యర్థుల విలువైన వస్తువులు లేదా వస్తువులను భద్రపరచడానికి క్లాక్ రూమ్ వంటి సౌకర్యం పరీక్షా కేంద్రంలో అందుబాటులో లేదని జిల్లా కలెక్టర్ ఈ ప్రకటనలో తెలిపారు.

## ప్రారంభమైన శ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామంలోని శ్రీ రంగనాయక స్వామి ఊరుగుట్ట స్వయంగా వెలిశారు.ప్రతి సంవత్సరం శ్రావణమాసం నెలరోజుల పాటు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేస్తారు. చివరి రోజు స్వామివారి రథోత్సవం వైభవంగా. నిర్వహించబడుతుంది.దీనిలో భాగంగా శుక్రవారం రోజు గ్రామంలోని రచ్చ కట్ట దగ్గర నుండి ఊరుగుట్ట పై ఉన్న దేవాలయం వరకు స్వామివారి పల్లకి సేవ నిర్వహించడం జరిగింది. అనంతరం స్వామివారికి అర్చన,అభిషేకం లాంటి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈ నెల రోజుల పాటు గ్రామంలో భక్తి నిష్ఠతలతో స్వామి వారికి పూజలు చేస్తారు. గ్రామంలోని ప్రజలు మద్యం,మాంసానికి ఈ నెల రోజుల పాటు దూరంగా ఉంటారు.ఈ కార్యక్రమంలో గ్రామ.పెద్దలు,మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్‌లకు నిధుల మంజూరు పై బిజెపి నాయకుల హర్షం



**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని వాల్మీకి,ముదిరాజు కుల సంఘాలకు కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడంపై పట్ల బిజెపి నాయకులు నంబిరాజు, కుర్వ రమేష్ దశరథ్ లు శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. బిజెపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో అభివృద్ధిలో భాగంగా గ్రామాలు కూడా అభివృద్ధి కావాలని ఉపాధి హామీ కింద రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు ఊహించని నిధులు కేటాయిస్తున్నారు. దానిలో భాగంగా మోడీ నేతృత్వం లోని ఎంపీ డీకే అరుణమ్మ మండల బీజేపీ శాఖ అడిగిన వెంటనే రెండు కమ్యూనిటీ హాల్స్ మంజూరు చేయడం జరిగింది. ముదిరాజ్, వాల్మీకి కమ్యూనిటీకి ఒక్కొక్కటి 9 లక్షల విలువ గల నిధులు మొత్తం 18 లక్షలు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎంపీ అరుణమ్మకు బీజేపీ మండల శాఖ కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ నిధులనుంచి రోడ్లకు, డ్రైనేజీలకు రూ.20 కోట్లతో అభివృద్ధి జరిగిందన్నారు. భవిష్యత్తులో ఇంకా అభివృద్ధి దృష్టిలో ఉంచుకొని కేంద్రం, ఎంపీల ద్వారా నిధులు తెస్తామని బిజెపి నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో ఆకుల అంజన్న, దాసరి చంద్రుడు, లంకాల రవి, సురేందర్, నర్సింలు, నాగేష్, చంద్రన్న, ఆవుల రాజు, గొల్ల బాలన్న, శ్రీను, వికాస్ టైలర్ నరసింహ,రేషం చంద్రన్న, మామిళ్ళ మాసన్న, రాజేష్, శంకర్, గుజ్జుల శ్రీను, నాగరాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ,రైతు సంక్షేమ శాఖ చైర్మెన్ కోదండ రెడ్డితో సంపత్ కుమార్ ప్రత్యేక సమావేశం



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి ని శాలువాతో సత న్మరించిన రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి తెలంగాణ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మన్ కోదండరెడ్డి ని కలిసి అలంపూర్ నియోజక వర్గం లో రైతులు అత్యధికంగా ఉండటం వల్ల అలంపూర్ మార్కెట్ యార్డు సరిపోవడం లేదు అని కనుక ఐజ కి కొత్తగా మార్కెట్ యార్డు ఏర్పాటు చేయాలని కోరిన ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎస్.ఏ.సంపత్ కుమార్. మరియు రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి గారు కొత్తగా వచ్చిన నిబంధనలకు అనుకూలంగా నివేదిక ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది త్వరలోనే అలంపూర్ నియోజకవర్గ ఐజ ప్రాంత రైతులకు నూతన మార్కెట్ కమిటీని అందుబాటులోకి తెస్తామని అన్నారు. ఐజ మండల మరియు పక్కన ఉన్నటువంటి ఇతర మండలాల రైతులు ఇకపైన ఆంధ్రప్రదేశ్ లో నీ కర్నూలు కు ఎమ్మిగనూరుకు కర్ణాటకలోని రాయచూరుకు వెళ్లాల్సిన అవసరం లేకుండా వారి పంటను ఐజ మార్కెట్ లో నే అమ్ముకునే విధంగా చేస్తామని అన్నారు. ఈ సమావేశం లో సంపత్ కుమార్ వెంట రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి కమిషన్ సభ్యులు శ్రీరామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ఉన్నారు.

# సముద్రాన్ని తలపిస్తున్న పిడ్డెంపల్లి రోడ్డు

- తక్షణమే రోడ్డు మరమత్తులు చేపట్టాలి
- బిజెపి నాయకుడు : వీరప్ప





**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని పిడ్డెంపల్లి గ్రామానికి వెళ్లాలంటే వర్షాకాలం కావడంతో రోడ్డు మీద నీరు నిలిచి సముద్రాన్ని తలపిస్తుంది. యానగుంది – దామరగిద్ద మెయిన్ రోడ్డు నుండి పిడ్డం పల్లికి వెళ్లే మట్టి రోడ్డు మొత్తం నీటితో సముద్రాన్ని తలపిస్తుంది. దాదాపుగా 3 కిలోమీటర్ల దూరం వరకు రహదారి గుంతమయంగా మారింది రోడ్డు అధ్వానంగా మారడం వల్ల వాహనదారులతోపాటు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో రోడ్డపై ఉన్న గుంతల్లో నీళ్లు నిలిచి ఎక్కడ రోడ్డు ఉందో ఎక్కడ గుంత ఉందో కనబడక వాహనదారులు నానా అవస్థలు పడాల్సి వస్తోంది. రోడ్డు పై వెళ్ళాలంటే నరకం... రోడ్డుపై వెళ్లాలంటేనే ప్రాణాన్ని గుప్పిట్లో పెట్టుకొని వెళ్లాల్సి వస్తుంది. ఎక్కడ గుంత ఉందో ఎక్కడ రోడ్డు ఉందో అర్థంకావడం లేదు ఇక రాత్రి సమయంలో ప్రయాణం చేయాలంటేనే భయమేస్తున్నది. రోడ్డుపై ప్రమాదాలు జరిగి చాలామంది గాయాల పాలయ్యారు. అధికారులు, ప్రభుత్వం స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయించాలని బిజెపి నాయకులు వీరప్ప డిమాండు చేశారు.

# ఈనెల 27న గ్రామ పాలన అధికారుల పరీక్ష

- ఉదయం 10 నుంచి 1 గంటల వరకు
- మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు పరీక్ష నిర్వహణ

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** గ్రామ పాలన అధికారుల రెండవ దఫా పరీక్ష ఈ నెల 27 న నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తెలిపారు. గ్రామ పాలన అధికారుల రెండవ దఫా పరీక్షను ఈనెల 27 న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు, అలాగే మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పరీక్ష నిర్వహణకు సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. గ్రామ పాలన అధికారుల రెండవ దఫా నిర్వహించే పరీక్ష రాసే అభ్యర్థులు పాస్‌పోర్ట్ ఫోటోను నిర్దిష్ట స్థలంలో అతికించాలని, లేకుంటే, హాల్ టికెట్ అంగీకరించబడదని, పరీక్షప్రవేశంకు నిరాకరించడం జరుగుతుందని తెలిపారు. హాల్ టికెట్‌ను పరీక్షా కేంద్రం ప్రవేశ ద్వారం వద్ద, పరీక్ష హాలులో కూడా చూపించాలని, లేని పక్షంలో అభ్యర్థులు పరీక్ష రాయడానికి అనుమతించబడరని స్పష్టం చేశారు. అంతేకాకుండా అభ్యర్థి నామినల్ రోల్స్‌లో అతికించడానికి పరీక్షా హాలులో ఒక పాస్ పోర్ట్ సైజు ఫోటోను సమర్పించాలని సూచించారు. పరీక్ష రాసే అభ్యర్థులు మొబైల్ ఫోన్లు, టాబ్లెట్లు, పెన్ డ్రైవ్‌లు, బ్లూటూత్ పరికరాలు వంటి ఎలక్ట్రానిక్ లేదా ఇతర గాడ్జెట్‌లను తమ వెంట తీసుకురావద్దని చేతి గడియారాలు, వాచ్ కాలిక్యులేటర్లు. లాగ్‌టేబుళ్లు. పర్సులు. నోట్స్, చార్టులు, పేపర్లు లేదా రికార్డింగ్ పరికరాలు పరీక్ష కేంద్రం లోపలకి తీసుకు రావడానికి అనుమతి లేదని. అభ్యర్థులు, ముఖ్యంగా మహిళలు హ్యాండ్‌బ్యాగులు / జోలాస్ / పౌచ్‌లు మొదలైన వాటిని తీసుకుని పరీక్షకు రాకూడదని సూచించారు. అభ్యర్థుల విలువైన వస్తువులు లేదా వస్తువులను భద్రపరచడానికి క్లాక్ రూమ్ వంటి సౌకర్యం పరీక్షా కేంద్రంలో అందుబాటులో లేదని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. జీపీవో పరీక్ష కు సంబంధించిన 9154283913 హెల్ప్ నెంబర్‌ను సంప్రదించ వచ్చని ఆయన తెలిపారు.

# కున్సి గేట్ దగ్గర బస్సులు ఆపడం లేదని గ్రామస్తుల ధర్నా



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని కున్సి గ్రామ గేట్ వద్ద కర్ణాటక ఆర్టీసీ బస్సులు ఆపడం లేదని శుక్రవారం ఆ గ్రామస్తులు 150 జాతీయ రహదారి పై బైఠాయించారు. రాయచూర్ టూ యాద్గిర్, గ్రామ ప్రజలు,ప్రయాణీకుల సౌకర్యార్థం కర్ణాటక ఆర్టీసీ బస్సులు ఆపాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న కున్సి, ఆలంపల్లి, చేగుంట గ్రామాల నుండి అనునిత్యం వ్యాపార, వాణిజ్య, విద్యా, అవసరాలు నిమిత్తం రాయచూర్, యాద్గిర్, శక్తినగర్, గుల్బర్గా ఇతర పట్టణాలకు వందలాదిమంది ప్రయాణికులు,రైతులు ప్రయాణిస్తుంటారు. అలాంటి సమయంలో గేట్ వద్ద స్టాప్ ఇవ్వకుండా ప్రయాణికులకు, రైతులకు కర్ణాటక ఆర్టీసీ డిపో ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇటీవల రాయచూర్, యాద్గిర్ ఆర్టీసీ డిపో మేనేజర్లకు అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో వినతులు సమర్పించినప్పటికీ ఫలితం లేదని మండిపడ్డారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే కున్సి గేట్ వద్ద బస్సు నిలపాలని ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కున్సి గేట్ వద్ద బస్ స్టాప్ ఇచ్చేవరకు పెద్ద ఎత్తున ధర్నా, నిరసన కార్యక్రమాలు చేపట్టి ఎక్కడి వాహనాలు అక్కడ స్తంభింప చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామ పెద్దలు, అఖిలపక్ష నాయకులు, యువకులు, పాల్గొన్నారు.

# వీరభద్రేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో కల్యాణ మండప నిర్మాణానికి శంకుస్థాపన

- త్వరలోనే అందుబాటులోకి కల్యాణ మండపం : రాజ్ కుమార్ రెడ్డి



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని క్యాతన్ పల్లి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించనున్న నూతన కల్యాణ మండప నిర్మాణానికి దేవాలయ నిర్వాహకులు, గ్రామస్తులు, ఫౌండేషన్ సభ్యులతో కలిసి రాజ్ కుమార్ రెడ్డి శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వీరభద్రేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో కల్యాణ మండపం లేక ఎంతో మంది భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ దేవాలయ ప్రాంగణంలో కల్యాణ మండప నిర్మాణానికి సహకరించాలని గతంలో దేవాలయ నిర్వాహకులు తమను కోరారని, వారి విజ్ఞప్తి మేరకు కల్యాణ మండప నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. త్వరలోనే దేవాలయ ప్రాంగణంలో కల్యాణ మండపాన్ని నిర్మించి భక్తుల సౌకర్యార్థం అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు. పెళ్లిల సీజన్ లో ఇక్కడ భక్తులు వివాహాలు జరుపుకుంటారని, అలాంటి వారికి ఈ కల్యాణ మండపం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. రాజ్‌కుమార్ రెడ్డిని, ఫౌండేషన్‌సభ్యులను దేవాలయ నిర్వాహకులు, పురోహితులు శాలువాలతో సత్కరించి స్వామి వారి ఫోటోను బహూకరించారు. అంతకుముందు దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు నారాయణ, ఉపాధ్యక్షులు బసంత్ రాజ్ పటేల్, కోట్లే శరణప్ప, బసిరెడ్డి, మోహన్ రెడ్డి, గంగాధర్, పురోహితులు శివకుమార్, శరణయ్య, గణేష్, చెన్ను, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా 3వ మహాసభల వాల్ పోస్టర్స్ విడుదల



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో శుక్రవారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ నరసింహ, సిపిఐ రాష్ట్ర నాయకులు వార్ల వెంకటయ్య, కొకుంట్ల కేశవులు గౌడ్, సిపిఐ జిల్లా మహాసభల వాల్ పోస్టర్స్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగష్టు 1, 2వ తేదిలో సిపిఐ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా 3వ మహాసభలు కల్వకుర్తి పట్టణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆగష్టు 1నకల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మధ్యాహ్నం 3గంటలకు భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ నరసింహ హాజరవుతున్నారని అన్నారు. ఆగష్టు 2వ తేదీన ఎంపిడివో కార్యాలయం ఎదురుగా ఉన్న శుభం ఫంక్షన్‌హాల్‌లో ప్రతినిధుల సభ ఉంటుందన్నారు, నాగర్ కర్నూల్ జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున సిపిఐ కామ్రేడ్స్ తరలివచ్చి ఈ మహా సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు కొమ్ము భరత్ డాక్టర్ శ్రీనివాసులు, సిపిఐ కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జి పులిజాల పరశురాములు, ఎఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శివకృష్ణ, తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి కర్రోళ్ల స్వప్న భాస్కర్ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలో పసుపుల చిన్న వెంకన్న మృతి చెందడంతో ఆ కుటుంబానికి కర్రోళ్ల స్వప్న భాస్కర్ మానవత దృక్పథంతో స్పందించి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు అందజేశారు అదేవిధంగా కోదండం 2000 రూపాయలు ఆర్థిక సాయం కింద అందజేశారు ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ ఈశ్వర్ శివుడు ఆదిత్య తదితరులున్నారు.

## పాఠశాలకు టివిని అందజేసిన భీష్మ రాజ్ ఫాండేషన్ అధినేత రాజ్ కుమార్ రెడ్డి




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట మాడ్రన్‌స్కూల్‌లో చదువుకుంటున్న విద్యార్థుల సౌకర్యార్థం ఎల్ ఈడీ టీవీని ఫౌండేషన్ సభ్యులతో కలిసి నిర్వాహకులకుభీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అందజేశారు కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- బిజెపి కిషన్ మోర్చా జాతీయ కార్యదర్శి పాపన్న గౌడ్.**



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేని ఫెస్టో లో వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన అన్ని హామీలను విస్మరించిందని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పాపన్న గౌడ్ విమర్శించారు. శుక్రవారం పాలమూరు జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ని కలిసి రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియ జేస్తున్నామని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,ఎలాంటి ఆంక్షలు లేకుండా మేని ఫెస్టోలో చెప్పిన విధంగా రెండు లక్షల వ్యవసాయ రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేశారు 10 రకాల పంటలకు బోనస్ ఇస్తానని చెప్పి ఇప్పుడేమో సన్న వడ్ల కు మాత్రమే బోనస్ ఇస్తున్నారని విమర్శించారు. వరి మొక్కజొన్న కందులు సోయాబీన్ పత్తి మిర్చి పసుపు ఎర్రజొన్న చెరుకు జొన్న రకాలకు తక్షణమే ఐదు వందల రూపాయల బోనస్ చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి ఫస ల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తామని చెప్పి ఇంతవరకు దాని ఊసే ఎత్తడం లేదు రైతు భరోసా ఎకరాకు 15000 ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి 12000 ఇస్తున్నప్పటికీ మరి కొంతమంది రైతులకు ఆంక్షలు ఉండడంవల్ల రైతు భరోసా అందడం లేదు అన్నారు. ప్రతి జిల్లాలో విజిలెన్స్ అండ్ మానిటరింగ్ విభాగం ఏర్పాటు చేసి నకిలీ విత్తనాల విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. కలెక్టర్ కలిసి న వారిలో బిజెపి జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి ,జిల్లా ప్రధాన కార్య దర్శు లు రమేష్ కుమార్, కిరణ్ కుమార్ రెడ్డి, నాయకులు పాండురంగారెడ్డి, అచ్చు గట్ల అంజయ్య , కె.సతీష్ కుమార్ ,బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంవి బాలకృష్ణ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ గౌడ్ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మురళీకృష్ణ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బుక్క నవీన్ పాల్గొన్నారు.

## మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి: రజినీ




**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా మహిళా సమైక్య సంఘం కార్యాలయంలో జిల్లాలోని మండల మహిళా అధ్యక్షులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయమూర్తి రజిని గారు మాట్లాడుతూ. అవసరం కలిగి ఉన్న అన్ని వర్గాల మహిళలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సేవలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మహిళా చట్టాల గురించి వివరిస్తూ గృహహింస చట్టం 2005 మరియు పోష్ యాక్ట్ గురించి తెలియజేశారు. గ్రామాలలో ఉన్న మహిళలకు ఉచిత న్యాయ సేవలు గురించి తెలియజేయాలని మండల అధ్యక్షులకు సూచించారు మరియు ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య, జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు స్వరూప, జిల్లా మేనేజర్లు ఆనందం మరియు నాగ మల్లిక పాల్గొన్నారు.

## సాతాపూర్ గ్రామంలో మానవతా హస్తం బాధిత కుటుంబానికి పదివేల ఆర్థిక సాయం చేసిన యువ నాయకుడు శివ రాజేశ్వరరావు



**పెద్దకొత్తపల్లి, మేజర్ న్యూస్:** పెద్దకొత్తపల్లి మండలంలోని సాతాపూర్ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పెబ్బేటి సన్నయ్య తండ్రి బాలయ్య (45) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి అకస్మాత్తుగా మరణించడం గ్రామాన్ని శోకసంద్రంలో ముంచెత్తింది. ఈ విషాద వార్త తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శివ రాజేశ్వరరావు శుక్రవారం మృతుని నివాసానికి వెళ్లి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కష్టకాలంలో అండగా ఉండే మనుషులు మన జీవితాల్లో దేవుడితో సమానమని చెప్పే మాటకు న్యాయం చేస్తూ, కుటుంబ సభ్యుల కు ఖర్చుల నిమిత్తం పది వేల రూపాయల నగదు ఆర్థిక సాయాన్ని అందజేసి మానవతను చాటారు.ఈ సందర్భంగా శివ రాజేశ్వరరావు మాట్లాడుతూ మీ కుటుంబం ఎదుర్కొంటున్న ఈ కష్టం లో మేమంతా మీతో ఉన్నాం. మీరు ధైర్యంగా ఉండండి. ఇది మా వంతు బాధ్యత అని బాధిత కుటుంబానికి భరోసా కలిగించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. వారిలో సాతాపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ నారాయణరావు యూత్ కాంగ్రెస్ జూపల్లి యువసేన నాయకులు అరిపల్లి అర్జున్ యాదవ్,కుందేల నాగేష్, వడ్డే సత్యం, సారాయి మల్లేష్, పెబ్బేటి రాము, రమణ, వెంకటస్వామి గార్లు కూడా పాల్గొని తమ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రజల్లో మానవీయతను చాటించే సంఘటనగా నిలిచింది. పేద ప్రజల పక్షాన నిలిచే నాయకులు ఉన్నంత కాలం సమాజంలో మానవత్వానికి వెలుగు ఉంటుంది అనే నమ్మకాన్ని ఈ కార్యక్రమం మరోసారి నిరూపించింది.

## సంక్షోభంలో ఉన్నరైతంగాన్నికి గిట్టుబాటు ధర చెల్లించాలి

**- అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.కృష్ణ**




**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రథమ మహాసభలు జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్‌లో సభలను ఏఐపికె ఎంస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం కృష్ణ ప్రారంభిస్తూ రైతులుసంక్షోభం నుండి బయట పడాలంటే రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చెల్లించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫారసులనుఅమలు చేసి రైతు వ్యవసాయం పై పెట్టిన పెట్టుబడి పై 50%కలిపి ధర నిర్ణంచాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్, పెట్టుబడి దారులకు, సామ్రాజ్యవాదులకు దాసోహం చేస్తున్నాయన్నారు. దీనికి వ్యతిరేకంగా రైతులు సంఘాలు ఏర్పాటు చేసుకొని రైతంగం సంఘటితం కావాలన్నారు. ముఖ్యవక్తగా హాజరైన అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు బి రాము, మాట్లాడుతూ దేశంలో 2014లో బిజెపిపార్టీ అధికారంలోకి వస్తే స్వామినాథన్ సిఫారసులకు అనుగుణంగా 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేసి రైతులను ధనవంతులుగా మారుస్తానని చెప్పారు. రైతులు తమ పంటలను నిలువ చేసుకొని మార్కెట్లో తమకు గిట్టుబాటు ధరకు అమ్ముకునే వెసులుబాటు కల్పించి మార్కెట్లో దళారీ వ్యవస్థను లేకుండా చేస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే కార్పొరేట్ వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతులకు గుదిబండగా మార్చరాన్నరు ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం నాయకులతో పాటు అయ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్‌లో మొక్కజొన్న పంటలో చీడపీడల పైన శిక్షణ



**బిజినాపల్లి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామరైతు వేదికలో మొక్కజొన్న పంటలో చీడపీడల నివారణ గురించి శుక్రవారం పాలెం కేవీకే ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా కెవికె కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ వర్షాకాలంలో పత్తి మొక్కజొన్న పంటల ఎలా సాగు చేసుకోవాలి వర్షాకాలంలో పంటలను ఎలా సంరక్షించుకోలే రైతులకు వివరించారు అదేవిధంగా సమర్థవంతమైన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో రావే విద్యార్థులు గ్రామ పెద్దలు రైతులు తదితరులున్నారు.

## నూతన మండలాధ్యక్షుణి సన్మానించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** శుక్రవారం రోజు తన స్వగృహంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఇటీవల పానగల్ మండల బి.ఆర్.ఎస్పార్టీ అధ్యక్షులుగా నియమితులైన పెబ్బేటి వీరసాగర్‌ని తన స్వగృహంలో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగామాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీపట్ల అంకితభావం,విధేయత కలిగి నిత్యం ప్రజాక్షేత్రంలో ప్రజల సమస్యల కోసం పోరాడాలని అదేవిధంగా పార్టీలోని అందరినీ కలుపుకొని పార్టీ పటిష్టతకు కృషి చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దుందుభి మోగించాలని సూచించారు. ఈ కార్యక్రమములో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, జిల్లా ఎస్.టి.సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్ నాయక్, మాజీ ఎం.పి.టి.సి మిద్దె. కృష్ణ, చిట్యాల. రాము, రాజేశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సుధాకర్ యాదవ్, సుధాకర్ నాయక్, రామ్ బాబు నాయక్, పెబ్బేటి. ఎల్లస్వామి, మిద్దె. రాజు, తదితరులు పాల్గొన్నారు.

### రేపు జిల్లా కేంద్రానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు రాక పి శ్రీనివాస్ రెడ్డి. బిజెపి జిల్లా అధ్యక్షులు.



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర రథసారథి తేదీ 26/07/2025 జిల్లా కేంద్రానికి వస్తున్నారని బిజెపి జిల్లా అధ్యక్షులు పి. శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు అప్పనపల్లి దగ్గర నుండి మెట్టు గడ్డ, బస్టాండ్ ,అశోక్ థియేటర్ చౌరస్తా , వన్ టౌన్ చౌరస్తా, మీదుగా అన్నపూర్ణ గార్డెన్ వరకు బైక్ ర్యాలీ తో ఘనంగా కార్యకర్తల స్వాగతం ఉంటుందని వారు తెలిపారు. నూతనంగా రాష్ట్ర బాధ్యతలు తీసుకున్న తర్వాత మొట్ట మొదటిగా జిల్లాకు వస్తున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల స్థాయి నాయకులు బూతు స్థాయి కార్యకర్తలు అభిమానులు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా వారు కోరారు.

## ఉచిత వైద్య శిబిరం



**మాగనూర్ మేజర్ న్యూస్ :** ఓఎంఐఎఫ్ సమస్త ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామ ప ం చా య ి తీ కార్యాలయం ఆవరణలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. వివిధ రకాల రోగులకు సంబంధించి సుమారు 200 మంది ప్రజలకు అనుభవజ్ఞులైన వైద్యులతో అవసరమైన పరిక్షలు చేసి ఉచితంగా మందులు, టానిక్‌లు పంపిణీ చేశారు. అదేవిధంగా రోగులకు సలహాలు, సూచనలు అందజేశారు. నీరు పేదల ఆరోగ్యం కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తమ్, పృథ్వీ రాజ్, మెడికల్ ఇంచార్జీ సోంషన్,డిస్టిక్ కోఆర్డినేటర్ హజమ్మ, మండల కో ఆర్డినేటర్ శాంతప్ప, నర్సింహులు, హెల్త్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు లింగ బలిజ సంఘం సర్వసభ్య సమావేశం

**పాలమూరు మేజర్‌న్యూస్:** ఆదివారం పట్టణ వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం సర్వసభ్య సమావేశం స్థానిక బోయపల్లి రోడ్డులోని తువ్వగుట్ట పైనున్న బసవభవన్‌లో ఉదయం 10-30 గంటలకు నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు పోకలు శివుడు, కార్యదర్శి ఆవిటి శంకర్ లింగంలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి సమావేశంలో సంఘం ఆర్థిక నివేదిక, సమాజసభ్యుల ఓటరు జాబితా, ఎన్నికల నిర్వాహణపై చర్చించనున్నట్లు వారు తెలిపారు. కనుక పట్టణ వీరశైవ లింగాయత్ లింగ బలిజ కులస్తులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.


## మృతుడికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసిన మాజీ మంత్రి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణం నాగవరం కి చెందిన నల్లవోతుల బాలకిస్టి కుమారుడు కి"శె" భాస్కర్ మరణించిన విషయం తెలుసుకొని నేడు వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి దహన సంస్కారాల నిమిత్తం ఆర్థికసహాయం అందజేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి వెంట వార్డు అధ్యక్షులు పెద్ద ముక్కుల రవి, వెంకటేష్ గౌడ్, సత్యం, యాదగిరి,నాగరాజు, వెంకటయ్య, మాన్యం, రఫీ, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## మీసేవలో నూతన సర్వీస్ పై అపరెటర్లతో సమావేశం





**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** జిల్లాకలెక్టరేట్ కార్యాలయంలో అన్ని మి సేవ ఆపరేటర్లకు శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించటం జరిగింది ప్రస్తుతం ఉన్న సర్వీసెస్‌తో పాటు కొత్తగా కమ్యూనిటీరీ ఇష్యూ సర్టిఫికేట్ ద్వారా ప్రజలు ప్రతి సంవత్సరం మళ్ళీ మళ్ళీ సర్టిఫికెట్ తీసుకోవలసిన అవసరం వస్తె నూతన విధానము ప్రవేశ పెట్టారు దీనిపై జిల్లాలోని అన్ని మి సేవ కేంద్రాల ఆపరేటర్ కి అవగాహన కల్పించటం జరిగింది ఈ కార్యక్రమంలో ఈ జిల్లా మేనేజర్ విజయ్ కుమార్, మీ సేవ సూపరిండెంట్ దయాకర్ రెడ్డి, అలాగే జిల్లా ఆపరేటర్స్, తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు అభిమన్యు రెడ్డి ఆర్థిక సాయం



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండలం ఖానాపూర్ గ్రామనికి చెందిన బ్యాగరి యాదగిరి(20) మరణించడం జరిగింది. మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శేఖర్, అంజయ్య, మహేందర్, యాదగిరి, చెన్నయ్య, సంతోష్, గోవర్ధన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అభిమన్యు యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచుకోవాలి : జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఆగ్రో రైతు సేవ కేంద్రాలు మరియు ఎరువుల డీలర్ల%శీ%దరికీ రైతు వేదిక నాగవరం నందు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ ప్రతి డీలర్ రైతులకు సరిపడినంత యూరియాని అందుబాటులో ఉంచుకోవాలని ముఖ్యంగా సహకార సంఘాలు మరియు అగ్రో రైతు సేవ కేంద్రాలు యూరియా 20 టన్నుల కంటే ఎక్కువగా ఎల్లప్పుడూ నిల్వ ఉంచుకోవాలని మరియు ఎరువుల స్టాక్ రిపోర్టును డిస్ప్లే చేయాలని సూచించారు. మండలాల వారీగా యురియాతోపాటు ఇతర ఎరువుల నిల్వలను మండల వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. యూరియా సరఫరాలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, వనపర్తి సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి, వ్యవసాయ అధికారులు మరియు వనపర్తి తాలూకాలోని ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

## గుండె పోటుతో యువ రైతు మృతి



**మద్దూర్ మేజర్ న్యూస్ :** గుండె పోటుతో ఓ యువ రైతు మృతి చెందిన ఘటన నారాయణ పేట జిల్లా మద్దూర్ మండల పరిధిలోని చెన్నారెడ్డిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు, కుటుంభ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నంపుల హన్మి రెడ్డి కుమారుడు నంపుల గుర్నాథ్ రెడ్డి(41)కు శుక్రవారం తెల్ల వారు జామున చాతీ లో నొప్పి వస్తుందని తన భార్య రజిని తో చెప్పాడు. నొప్పి తీవ్రత ఎక్కువ కావడం తో ఉదయం 4 గంటలకు తన స్నేహితుడు వెంకట్ రెడ్డి వద్దకు వెళ్ళాడు. అతను హుటా హుటీనా తనకారులో మద్దూరు లోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా ఆ సమయంలో వారు ఫోన్ లిఫ్ట్ చేయలేదు. 108 కు ఫోన్ చేసి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. డాక్టర్ చెకప్ చేసి అప్పటికే మృతి చెందినట్టు తెలిపారు.మృతుని కి భార్య,ఇద్దరు కొడుకులు ఉన్నారు.గుర్నాథ్ రెడ్డి మంచి మనసున్న వ్యక్తి అని చిన్న వయసులో అకాల మరణం చెందాడం తో కటుంభ సభ్యులు, స్నేహితులు గుండెలు అవిసేలా ఏడ్చారు. ఆయన మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## అచ్చంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల భూములను పరిరక్షించాలని ఏబీవీపీ డిమాండ్



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉన్నటువంటి భూమి 166 సర్వే నంబర్ గల భూమి అన్యక్రమణకు గురి కావడం జరిగిందని ఏబీవీపీ విద్యార్థి సంఘం నేతలు అన్నారు ఈ సందర్భంగా శుక్రవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో కాలేజీ పరిరక్షణలో భాగంగా కాలేజీని సందర్శించి భూమి యొక్క వివరాలు మరియు అన్యాక్రమణ భూమిని అక్రమార్కులను ఉపేక్షించేది లేదని ఏబీవీపీ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముక్తాల శాంతన్. మాట్లాడుతూ ప్రభుత్వానికి కేటాయించిన భూమి ప్రవేట్ గుండాలను అడ్డం పెట్టుకొని భూమిని కాజేయడానికి చూస్తున్నారని. అని ఆయన అన్నారు. అదేవిధంగా ఎంత పెద్ద వారైనా తగ్గేదే లేదని. విద్యార్థుల భావి తరాల భవిష్యత్తు బాగుపడాలంటే కళాశాల నాలుగు గోడల మధ్యలోనే జరుగుతుందని అన్నారు. కొందరు ప్రైవేటు వ్యక్తులు భయభ్రాంతులకు గురిచేసిన వెనక్కి తగ్గే పరిస్థితి లేదంటూ మాకు ధర్మాసనం మీద పూర్తి నమ్మకం ఉందని, ప్రభుత్వ భూమి ప్రభుత్వ కళాశాలకే వర్తిస్తుంది అని. కానీ ప్రైవేట్ వ్యక్తులకు మాత్రం ఈ ప్రభుత్వ స్థలాల్లో ఎలాంటి జోక్యం చేసుకున్న రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా చర్యలు తీసుకుంటామని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ శివ శంకర్ మరియు ఆనంద్ కుమార్, సాయి, వినోద్, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సేవ సమితి గ్రామ కమిటీ ఎన్నిక



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల పరిధిలోని దేశాయిపల్లి గ్రామంలో రెడ్డి సేవ సమితి గ్రామ కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెడ్డి సేవ సమితి గ్రామ అధ్యక్షులుగా వెంకట్రాంరెడ్డి, కార్యదర్శిగా కరుణాకర్ రెడ్డి, ట్రెజరర్ గా హన్మంత్ రెడ్డి, సలహాదారుగా భాస్కర్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్ రెడ్డి, బసంత్ రెడ్డి,సహా కార్యదర్శులుగా శ్రీనివాస్ రెడ్డి, మధుసుధన్ రెడ్డి, 15 మంది సభ్యులతో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీనీ సీనియర్ జిల్లా మాజీ సహాయ కార్యదర్శి బాల్ చందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

## మొక్కలు నాటి సంరక్షించాలి



**మాగనూరు మేజర్ న్యూస్ :** 75 వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని వర్కూర్ గ్రామంలో ఎంపీడీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మానవ మనుగడకు మొక్కలే ప్రధాన ఆధారమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. మొక్కలు నాటి గ్రామమంతా పచ్చదనం పెంపొందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసింహ రెడ్డి, గ్రామ టెక్నికల్ అసిస్టెంట్ హర్షవర్ధన్, ఫీల్డ్ అసిస్టెంట్ తాయప్ప,మాజీ వైస్ ఎంపీపీ తిప్పయ్య, ఉపాధ్యక్షులు మొగులప్ప, మాజీ యువజన కాంగ్రెస్ యూత్ జనరల్ సెక్రెటరీ నరసింహ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి కమిషనర్ మహమ్మద్ షేక్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ తెలిపారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణ కేంద్రంలో వందరోజుల పట్టణ ప్రణాళికలో భాగంగా మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ మనుగడకు చెట్లు ఎంతో కీలకమని ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని సూచించారు, కాలుష్య రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని, నాటి మొక్కలే రేపటి వృక్షాలన్నారు, ఇంటి పరిసరాలలో తప్పనిసరిగా మొక్కలు నాటాలని సూచించారు, మంచి గాలి వాతావరణం అందిస్తాయని కమిషనర్ చెప్పారు, ప్రతి ఇంటికి రెండు ముక్కలు నాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది చంద్రయ్య, శివ, రామ్ సాగర్, రాజు, తదితరులు ఉన్నారు.

## నేడు జిల్లా కేంద్రానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు రాక

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** పి శ్రీనివాస్ రెడ్డి. బిజెపి జిల్లా అధ్యక్షులు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర రథసారధి ఎన్ రామచంద్ర రావు నేడు జిల్లా కేంద్రానికి వస్తున్నారని బిజెపి జిల్లా అధ్యక్షులు పి. శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు అప్పనపల్లి దగ్గర నుండి మెట్టు గడ్డ, బస్టాండ్ ,అశోక్ థియేటర్ చౌరస్తా , వన్ టౌన్ చౌరస్తా, మీదుగా అన్నపూర్ణ గార్డెన్ వరకు బైక్ ర్యాలీ తో ఘనంగా కార్యకర్తల స్వాగతం ఉంటుందని వారు తెలిపారు. నూతనంగా రాష్ట్ర బాధ్యతలు తీసుకున్న తర్వాత మొట్ట మొదటిగా జిల్లాకు వస్తున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల స్థాయి నాయకులు బూత స్థాయి కార్యకర్తలు అభిమానులు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా వారు కోరారు.

## ఈనెల 26న కల్వకుర్తిలో ఎమ్మెల్యే పర్యటన

**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలో ఈనెల 26న శనివారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పర్యటిస్తారని కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు వ్యవసాయ మార్కెట్ యార్డు లో 49 లక్షల రూపాయల తో షాపింగ్ కాంప్లెక్స్ మరమ్మతులకు శంకుస్థాపన, 2 కోట్ల 70 లక్షల రూపాయల వ్యయంతో రూఫింగ్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారని నాయకులు పేర్కొన్నారు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

- ఇందిరమ్మ ఇండ్లను సకాలంలో నిర్మించుకోవాలి
- ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంలో ఎరువులు ఉన్నాయి
- జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి



**జద్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** డెంగ్యూ,మలేరియా,విష జ్వరాలు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం డ్రై డే సందర్భంగా జడ్చర్ల పట్టణం లో 3 వార్డ్ గౌరీ శంకర్ కాలనీ,14 వ వార్డ్ నాగర్ కర్నూల్ రోడ్డు 6 వ వార్డులో పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. మున్సిపల్ సిబ్బంది డ్రై డే కార్యక్రమాల గురించి ఆమె స్థానిక ప్రజలను,మున్సిపల్ సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు.డ్రై డే సందర్భంగా 3 వ వార్డ్ గౌరీ శంకర్ కాలనీలో పర్యటించి మున్సిపల్ అర్.పి.లు, ఆశా, వార్డ్ అధికారులు పట్టణంలో ప్రజలకు చేపట్టిన అవగాహన కార్యక్రమాలు తెలుసుకున్నారు. పూలకుండీలు, పాత టైర్లు, కొబ్బరి బొండాలు, కూలర్‌లలో నీరు నిలవ వుండకుండా తొలగించాలన్నారు. స్థానిక ప్రజలతో మాట్లాడుతూ కేవలం మున్సిపాలిటీ మాత్రమే కాకుండా ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నీరు నిలవ వుంటే దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. ఖాళీప్లాట్‌లలో చెత్త చెదారం లేకుండా సంబంధిత ప్లాట్ యజమానికి నోటీస్ జారీ చేయాలని అన్నారు. నాగర్ కర్నూల్ రోడ్డు 14 వ వార్డ్ లో షాపుల ముందు వర్షా కాలంలో వరద నీరు రోడ్డు పైకి వస్తున్నట్లు కాలనీ వాసులు తెలుపగా వరద నీరు నిలిచి రోడ్డు పైకి రాకుండా డ్రైనేజీ ద్వారా వెళ్లేందుకు తగు చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ అధికారులను ఆదేశించారు. ఆరవ వార్డ్ కు వెళ్లి ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసుకున్న లబ్ధిదారులతో మాట్లాడారు. ఇందిరమ్మ ఇంటికి ఎంత ఖర్చు అవుతుంది%అ%.ఎన్ని రోజులలో నిర్మాణం పూర్తి అవుతుందని అడిగారు. బిల్లులు వచ్చాయా అడిగి తెలుసుకున్నారు. ఆరవ వార్డ్ లో డెంగ్యూ కేసు నమోదు అయిన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడారు.ఇంటి పక్కన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. నిరుపయోగంలో ఉన్న పాత బస్‌స్టాండ్‌లో చెత్త, చెదారం, పిచ్చి పొదలు వలన దుర్వాసన వస్తున్నట్లు పరిసర ప్రజలు తెలిపారు.పాత బస్ స్టాండ్ లో వ్యర్థాలు, చెత్త తొలగించి పరిశుభ్రం చేయాలని మున్సిపల్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.



● జడ్చర్ల ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్ ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. జడ్చర్లలో ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి (ఏరియా ఆసుపత్రి)ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆస్పత్రి ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న క్రిటికల్ కేర్ సెంటర్‌ను పరిశీలించి నిర్మాణ ప్రగతిని తెలుసుకున్నారు. ఆసుపత్రికి వెళ్లి ఓపి, ఇన్‌పేషంట్‌ల నమోదు తెలుసుకున్నారు. జ్వర కేసుల గురించి ఆరా తీశారు. పాత ఆసుపత్రి నుండి మార్చురీని కొత్త ఆసుపత్రికి షిఫ్ట్ చేయాలని సూచించారు.ఆసుపత్రికి అవసరమైన సదుపాయాలు గురించి ఏమైనా ఉంటే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంను తనిఖీ చేసిన కలెక్టర్ జడ్చర్ల మండలం బాదేపల్లి గ్రామంలో అగ్రోస్ రైతు సేవా కేంద్రం-2 గోదాం ను కలెక్టర్ తనిఖీ చేశారు. గోదాంలో ఎరువుల నిల్వ స్టాక్ ను తనిఖీ చేశారు. రైతులకు యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా, ప్రస్తుత అవసరాలకు మేర రైతులు యూరియా సరఫరా చేయాలని ఆదేశించారు. ● ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం-2లో 275 బస్తాల యూరియా అందుబాటులో ఉందని, ప్రతిరోజు స్టాక్‌వస్తూ ఉంటుందని తెలిపారు.



అక్కడికి వచ్చిన రైతుతో కలెక్టర్ మాట్లాడి ఎన్ని ఎకరాలలో పంట సాగు చేస్తున్నారు అనిఅడిగి తెలుసుకున్నారు. రైతుకు ఎన్ని యూరియా బస్తాలు ఇస్తున్నారు, భూమి వివరములు తనిఖీ చేశారు. పంట వేసిన రైతులకి పంటకు అవసరమైన యూరియా మాత్రమే సరఫరా చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు.జిల్లా కలెక్టర్‌తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మున్సిపల్ కమిషనర్ లక్ష్మా రెడ్డి,ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాచంద్ర కళ,వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులతో జర భద్రం



**మాగనూరు మేజర్ న్యూస్ :** అసలే వర్షాకాలం..పైగా సీజనల్ వ్యాధులు పొంచి ఉన్నాయి. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పారిశుధ్య సమస్యల కారణంగా మలేరియా, డెంగీ, చికున్ గున్యా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధుల వ్యాప్తికి కారణాలు కానున్నాయి. వాతావరణ మార్పుల కారణంగా అనేక సమస్యలు చుట్టుముడతాయి. ఈ సమయంలో వ్యాధులు సంక్రమించనుం డడంతో చాలా మంది ఇబ్బందులు పడే అవకాశముంది. సరైన జాగ్రత్తలు పాటిస్తే వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చునని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఒక సీజన్ నుంచి మరో సీజన్‌లోకి ప్రవేశించే ముందు రకరకాల ఇన్‌ఫెక్షన్లు దాడి చేస్తాయి. వాతావరణం చల్లగా ఉండటంతో వైరస్‌లు పెరిగే అవకాశం ఉంటుంది. దీంతో ఈ సీజన్‌లో వైరల్ ఇన్‌ఫెక్షన్లు, జ్వరాల ప్రమాదం తీవ్రంగా ఉంటుంది. ప్రతి పదిమందిలో నలుగురికి జలుబు, ఇద్దరికి జ్వరంతో కూడిన వైరల్ ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. ముఖ్యంగా పాత కాలీ టైర్లు , కొబ్బరి బొండాలు, గుంతల్లో నీరు నిల్వ ఉంటే ఎప్పటికప్పుడు తొలగించడం ఉత్తమం. అదేవిధంగా వర్షాకాలం కాబట్టి వానలో ఎక్కువగా తడవకుండా వానలో వెళ్లే గొడుగు, రెయిన్‌కోట్స్ తప్పనిసరిగా వాడాలి. ఎక్కువ చల్లదనం బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రతిరోజు పరిశుభ్రమైన కాచి, చల్లార్చిన నీటిని తాగడం మరి ఉత్తమం. అప్రమత్తంగా ఉండాలి ... సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఎలాంటి జ్వరం వచ్చినా నెగ్లెట్ చేయకుండా వెంటనే దగ్గర్లోని డాక్టర్‌ను సంప్రదించాలి. వైద్యుల సలహాల మేరకే మందులు వాడాలి. దోమ తెరలను వినియోగించాలి. పూల కుండీలు, ఎయిర్‌కూలర్ల నీటి గొట్టాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తపడాలి చల్లటివి కాకుండా వేడి పదార్థాలను ఆహారంగా తీసుకోవాలి. కాచి చల్లార్చిన నీటిని తాగాలి. అఫ్రోజ్ పాషా, వైద్యాధికారి మాగనూర్

## ఒకే బస్సులో ప్రయాణం సాధ్యం కాదని, అదనంగా మరో బస్సును నడపాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బస్సును అడ్డుకున్న విద్యార్థులు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉప్పేరు గ్రామంలో విద్యార్థుల నిరసన వ్యక్తం చేశారు వర్షానికి సైతం లెక్కచేయకుండా గంటపాటు ఆర్టీసీ బస్సును అడ్డగించిన విద్యార్థులు. 7 గ్రామాల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం మరో బస్సు నడపండి.విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉందని అదనంగా మరో బస్సును నడపాలని ఉప్పేరు గ్రామంలో నెట్టెంపాడు కు వెళ్ళే బస్సును అడ్డుకున్న పాఠశాల విద్యార్థులు. ఒకే బస్సులో ప్రయాణం సాధ్యం కాదని, అదనంగా మరో బస్సును నడపాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బస్సును అడ్డుకున్న విద్యార్థులు.ఈ సమస్యపై గద్వాల డిపో మేనేజర్ తక్షణమే స్పందించి మరో బస్సు నడపాలని విద్యార్థుల డిమాండ్.లేదంటే గద్వాల జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని పాఠశాల విద్యార్థుల డిమాండ్.

## స్థానిక ఎన్నికల కార్యశాల సమావేశం



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో నందిని ఫంక్షన్ హాల్ లో మండల బీజేపీ అధ్యక్షుడు మంగలి వేణు గోపాల్ ఆధ్వర్యంలో మండల స్థానిక ఎన్నికల కార్యశాల నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచేసినా రాష్ట్ర బీజేపీ నాయకులు నాగురావు నామాజీ ఈ కార్యక్రమాని ఉద్దేశించి స్థానిక ఎన్నికలు ఎంపిటిసి జడ్పిటిసి ల పై అత్యధిక స్థానాలు గెలువలని దిశ నిర్దేశం చేశారు ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి నర్సన్ గౌడ్ , జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతి రెడ్డి , బీజేవైఎం జిల్లా నాయకులు ఉప్పరి వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి సురేందర్ గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు వడ్డే శ్రీరాములు.సింగిల్ విండో డైరెక్టర్ మోహన్ రెడ్డి. మరికల్ మండల గ్రామాల భూత్ అధ్యక్షులు, బీజేపీ మండల నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాకర్ల పహాడ్ లో డ్రైడే



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ఫ్రైడే డ్రైడే సందర్భంగా మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామంలో శుక్రవారం మండల ప్రాథమిక వైద్య కేంద్రం సిబ్బంది గ్రామంలో పర్యటించి ఇంటింటికి ఫీవర్ సర్వేను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్య అధికారులు గ్రామంలో నీరు నిలువ ఉండి దోమ లార్వాలను గుర్తించిన డ్రమ్ములను సిమెంట్ హౌసులను ఇంటిలోని కూలర్స్,మట్టి పాత్రలోని నీటిని తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాములు, బాలమ్మ, జయశీల, విజయ, శ్రీనివాసులు, శరభలింగం, శ్రీనివాసులు, మాధవి, రజిత గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీలత, ఆశా కార్యకర్తలు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో వెరీ వెరీ గా నాటుతున్న మొక్కలు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలో వ్యాప్తంగా గ్రామాలలో విరివిగా మొక్కలు నాటుతున్నట్లు ఏపీవో మల్లేష్ తెలిపారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల పరిధిలోని ఉపాధి హామీ పథకం ద్వారా రోడ్ల వెంట %అఅ%ఇరువైపుల మొక్కలు నాటి సంరక్షణ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు, శుక్రవారం పర్వతాపూర్,గౌరారం బండపల్లి, దాసు పల్లి, రా కొండ తదితరచోట్ల రోడ్లకు ఇరువైపుల మొక్కలు నాటామన్నారు, అదేవిధంగా ఇంటింటికీ మొక్కల పంపిణీ చేసినట్లు ఏపీవో వివరించారు. ఖాళీ స్థలాల్లో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచాలని చేశారు, ఈసీ రామస్వామి, సిబ్బంది, కూలీలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని వినతి



**పాలమూరు మేజర్ న్యూస్ :** మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక నగరపాలక కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకులు కిళ్ళే గోపాల్ మాట్లాడుతూ నగరంలో పనిచేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులకు సబ్బులు, నూనెలు, చెప్పులు, రైన్ కోర్టులు ఇవ్వడం లేదన్నారు. అనారోగ్యం, వివిధ కారణాలవల్ల మరణించడం వల్ల పనిలో చేరిన వారి కుటుంబ సభ్యులందర్నీ పర్మినెంట్ చేయాలన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎర్ర నర్సింలు, సిఐటియు జిల్లా కోశాధికారి చంద్రకాంత్, పట్టణ కార్యదర్శి రాజ్ కుమార్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్ పాల్గొన్నారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసులు గౌడ్.



**పెబ్బేరు మేజర్ న్యూస్ :** పెబ్బేరు పట్టణానికి చెందిన బాలేశ్వరమ్మ కు 33000. రూపాయల పెబ్బేరు మండలం సుగూర్ గ్రామానికి చెందిన తెలుగు లక్ష్మమ్మ కు 100000 / రూపాయలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసులు గౌడ్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఇందుకుగాను లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటే సాగర్ మార్కెట్ డైరెక్టర్లు రామన్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ నరసింహనాయుడు, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, రణధీర్ రెడ్డి ,సత్యనారాయణ రెడ్డి, రజాక్ ,నరసింహ, బాలరాజు బాబు తదితరులు పాల్గొనడం జరిగింది.

#### పెండింగ్ లో ఉన్న స్కూల్ భవనాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు.



**పెబ్బేర్ మేజర్ న్యూస్ :** పెబ్బేరు మున్సిపాలిటీ చెనిమిళ్ళ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో గత కొన్ని రోజుల నుంచి స్కూల్ బిల్డింగ్ పనులు ఆగిపోవడంతో మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పరిశీలించి ఈ విషయాన్ని ఎమ్మెల్యే తుడి మెఘా రెడ్డి తో చర్చించి త్వరలోనే స్కూల్ బిల్డింగ్ పనులు పూర్తయ్యేతట్లు ప్రయత్నిస్తామని స్కూల్ ప్రధానోపాధ్యాయుడు నారాయణకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్ ,మాజీ, సర్పంచ్ సురేందర్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ రాములు ,రణధీర్ రెడ్డి, టి రాములు, రాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కురుస్తున్న వర్షానికి కూలే ఇండ్లను పరిశీలించిన ఆర్ఐ హైమద్ సెక్రెటరీ ఆజీ





**మహ్మదాబాద్ మేజర్న్యూస్:** గత నాలుగు ఐదు రోజులుగా కురుస్తున్నవర్షాలవలన కూలిన ఇండ్లను కూలబోయే ఇండ్లను పరిశీలించిన అధికారులు ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించిన గ్రామ కార్యదర్శి మహమ్మద్ హాజీ, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గాదిర్యాల్ గ్రామంలో గత మూడు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో పాటు ముసురు వేసుకున్నది, ఇలాగే వర్షం పడితే గ్రామంలోని కొన్ని ఇండ్లు కూలడానికి సిద్ధంగా ఉన్నాయి, అలాంటి ఇంటికి వెళ్లి వాటిని పరిశీలించాము, ఆ ఇంటిలోనీ ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించామని అన్నారు, వారిలో యాటకర్ల పెద్ద మల్కయ్య (మట్టి ఇల్లు)ను అతని తమ్ముడు ఇంటిలో పునరావాసం కల్పించాం, ఆముదాల చంద్రయ్య (రేకుల ఇల్లు) వీరి కుటుంబాన్ని గ్రామ పాఠశాలలో కి మార్చాం, ఖలీల్ కుటుంబ సభ్యులను గ్రామపంచాయతీ కార్యాలయంలోకి మార్చి పునరావాసం కల్పించామని అన్నారు, ఈ విషయాన్నీ ఎంపీడీవో నరేందర్ రెడ్డి కి మండల ఆర్ ఐ అహ్మద్ కి తెలుపగా,ఆర్ ఐ గ్రామానికి వచ్చి కూలడానికి సిద్ధంగా ఉన్న ఇళ్లలో ఉన్న ప్రజలు వర్షాలు ఆగిపోయేంతవరకు పునరావాస కేంద్రాలలోనే ఉండాలని అన్నారు,ఈ వర్షాకాలం లో గ్రామంలో ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే తెలపాలని అన్నారు.

## హంపి పీఠాధిపతుల భూములను పరిరక్షించాలి



**ఊట్కూర్ మేజర్ న్యూస్:** ఊట్కూరు మండలం దంతన్ పల్లి శివారులో గల హంపి మఠం పీఠాధిపతుల భూములను అన్యక్రాంతం కాకుండా ప్రభుత్వం పరిరక్షించాలని హంపి పీఠాధిపతుల శిష్య బృందం శుక్రవారం తాసిల్దార్ రవికి వినతిపత్రం అందించారు. స్థానిక శ్రీరామ్ నగర్ ఆంజనేయస్వామి ఆలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ మాట్లాడుతూ దంతన్ పల్లి శివారులో శంకర భారతి పేరిట సుమారు 700 ఎకరాల భూమి ఉందని తెలిపారు. అట్టి భూమిలో కొంత అన్యక్రాంతం కాగా సుమారు 200 ఎకరాల భూమి శంకరి భారతి పేరుపైన మిగిలి ఉందని ఆయన తెలిపారు. కొంతమంది దళారులు స్వాముల వారి భూమిని ఇతరుల పేర్లపై మార్చడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇటీవల 93, 97 సర్వే నంబర్లలో భూములను ఇతరుల పేర్లపై మార్చడం జరిగిందని అధికారులు స్పందించి అట్టి భూమిని రద్దు చేయాలని కోరారు. కొంతమంది దళారులు నకిలీ ఓ ఆర్ సి లను తీసుకువచ్చి భూములను ఇతరులపై పట్టాలు చేయడానికి యత్నిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే చాలా ఎకరాలు నకిలీ కాగితాలను సృష్టించి అక్రమ పట్టాలను చేసుకున్నారు. మిగిలిపోయిన మఠం భూములను కూడా భూభారతి చట్టాన్ని అడ్డం పెట్టుకొని దొంగ సాదా బైనామాలను చేసుకోవడానికి యత్నిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి స్వాములవారి భూముల పరిరక్షణకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో శిష్య బృందం సభ్యులు మేల్ గిరి కామలేకర్, రామచంద్ర అడ్వకేట్, హనుమంతు, వెంకట్ నారాయణ, ఎంగలి రాములు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో పఠనాసక్తి పెంపొందించాలి



**కృష్ణ మేజర్ న్యూస్ :** విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించేలా భోధన అందించాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ విద్యాసాగర్ అన్నారు. శుక్రవారం మండలంలోని గూడేబల్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండవ రోజు కొనసాగిన కాంప్లెక్స్ సముదాయా సమావేశాన్ని ఆయన పర్యవేక్షించి మాట్లాడారు. విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలు మెరుగుపరచాలన్నారు. ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులు ధారాళంగా చదవడం ,పదాలను, సరళ వ్యాఖ్యలను చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని పలు సూచనలు సలహాలు సూచించారు. ముఖ్యంగా రెండు పీరియళ్లను గ్రంథాలయానికి కేటాయించి అందంగా అలంకరణ చేసి, రంగురంగుల పుస్తకాలతో అందుబాటులోకి తీసుకుచ్చి విద్యార్థులు పఠన శక్తిని పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. నూతన విద్యా ప్రమాణాలతో విద్యార్థులకు భోధన అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నిజముద్దీన్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్, కిషోర్, నల్లే శివరాజ్, ఎంఆర్ అజయ్, హనుమ దాస్, కళ్యాణి, రాఘవేంద్ర, డీ. శేఖర్,మండల సిఆర్పిలు,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### రసాయన ఎరువుల దుకాణాల తనిఖీ చేసిన వ్యవసాయ జిల్లా అధికారి ఎం ప్రక్రియ నాయక్



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రసాయన ఎరువుల దుకాణాలైనా శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్ చింతరేవుల గ్రామము పద్మావతి ట్రేడర్స్ గుడం దొడ్డి గ్రామము హనుమాన్ ట్రేడర్స్ మాల్ దొడ్డి, శ్రీ అభయ ఆంజనేయ స్వామి ట్రేడర్స్ నెట్టెంపాడు మరియు మన రైతు బజార్ ధరూర్ తదితర దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి దుకాణంలో ఉన్న నిల్వలను తనిఖీ చేసి ఆన్లైన్లో నమోదు చేస్తూ ఉన్న నిల్వలను తెలంగాణ రైతులకు మాత్రమే ఆధార్ కార్డులు తీసుకొని వచ్చిన వారికి ఎరువులు విక్రయించాలని ఎట్టి పరిస్థితుల్లో సంచి పై ముద్రించిన ఎమ్మార్పీ ధరలకు మాత్రమే విక్రయించాలని ఎరువులు నిల్వలను దుకాణం ముందర కనిపించే విధంగా నిలువల బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించినది ఈ విషయంలో ఎవరైనా నిబంధనలను అతిక్రమించి వ్యాపారం చేసినచో వారిపైన రసాయన ఎరువుల చట్టం 1985 మరియు నిత్యవసర నిత్యవసర సరుకుల చట్టం 19 55 అనుసరించి తగిన చర్యలు తీసుకొనబడును అలాగే ప్రస్తుతం జిల్లాలో రైతులకు కావలసిన ఎరువులు, యూరియా 6050 మెట్రిక్ టన్నులు, డి ఎ పి 13 30 మెట్రిక్ టన్నులు, పొటాష్ 936 మెట్రి టన్నులు, సింగిల్ సూపర్ ఫాస్పేట్ 807 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 17 740 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నది రైతులు తమకు కావలసిన మేరకు మాత్రమే కొనుగోలు చేయాలని సూచించనైనది ఈ కార్యక్రమంలో డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల హాజరు శాతాన్ని పెంచాలి - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల హాజరు శాతం పెంచాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో వి. సి కాన్ఫరెన్స్ హాల్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీలలో హాజరు శాతంలో చర్యలు తీసుకోవాలని, పిల్లల బరువును ఎప్పటికప్పుడు గుర్తించాలని సూచించారు. అంతేకాకుండా వర్షాకాలం నందు ప్రబలే అంటువ్యాధులను రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఎం.పి.డి. ఓ , మున్సిపల్ కమిషనర్లతో సమన్వయంతో విద్యుత్ సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాల చుట్టుప్రక్కల పరిశుభ్రత గా ఉండేలా నిర్వహించాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా మహిళా,శిశు,వయో వృద్దులు, దివ్యాంగుల సంక్షేమ అధికారిణి జరీనా బేగం, సి.డి.పి.ఓ లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ వివిధ పథకాల పైన వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష సమావేశం



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండలం కేంద్రంలోని రైతు వేదికలో జిల్లాలోని రైతు వేదికలలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి ఆధ్వర్యంలో జిల్లాలోని అందరు వ్యవసాయ అధికారులు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులతో ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎం సక్రియ నాయక్ మండలం లోని రైతు వేదికలో సమీక్ష సమావేశానికి హాజరైనారు ఈ సమీక్ష సమావేశంలో వ్యవసాయ డైరెక్టర్ గోపి కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్వహించే వివిధ పథకాలు వ్యవసాయ యాంత్రీకరణ, జాతీయ ఆహార భద్రత పథకం వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకం జాతీయ నూనె గింజల మరియు ఆయిల్ ఫామ్ అదే విధంగా వానకాలం పంటకు కావలసిన రసాయన ఎరువుల వాడకం మరియు పంపిణీ తదితర అంశాల పైన సమీక్షిస్తూ జిల్లాలో ఎలాంటి ఎరువుల కొరత రాకుండా తగిన చర్యలు చేపట్టాలని అందరూ వ్యవసాయ అధికారులకు సూచించినారు. కార్యక్రమంలో స్థానిక ఏవో తో పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు రంగారెడ్డి ఆంజనేయులు ఏఈఓ ఫార్చర్ల ఆంజనేయులు,ఏఈఓ స్వరూప, నాగవేణి, వెంకట్ రాములు గౌడ్, రోహిత్ చంద్ర మరియు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## వర్షం నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి

### - ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** ఇటీవల కురుస్తున్న వర్షాలకు మునిసిపాలిటీ పరిధిలోని జిల్లా కేంద్రంలోని 10 మరియు 24 వార్డులలో వర్షపునీరు ఇండ్లల్లో చేరుకోవడంతో ఆయా ఇండ్ల యజమానులు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొంటున్నట్లు ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి దృష్టికి మాజీ కౌన్సిలర్లు బాదం సునీత నరేందర్ తోపాటు 24వ వార్డు కౌన్సిలర్ నిజాముద్దీన్ తీసుకురావడంతో శుక్రవారం ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డితో పాటు సిబ్బందితో కలిసి ప్రతి ఇంటిని పర్యవేక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోనే పరిస్థితి ఇలా నెలకొని ఉంటే ఎలా అని వెంటనే మున్సిపల్ అధికారులు సిబ్బంది ప్రజలకు సమస్యలు తలెత్తకుండా అన్నిచర్యలు తీసుకోవాలని ఆదేశించారు మురుగు నీరు కాలనీలలోకి ప్రవేశించకుండా ఎప్పటికప్పుడు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం అధికారులు వాటిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని మరో మారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కావద్దని మునిసిపల్ అధికారులకు హెచ్చరించారు కాలనీలలో ప్రజలు ఇటీవల కురిసిన వర్షాలకు తాము ఎదుర్కొన్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకువచ్చారు వెంటనే కాలనీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేయడం జరుగుతుందని వాటిని యుద్ధ ప్రాతిపదికన ఖర్చు చేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని సూచించారు కార్యక్రమంలో పలు వార్డుల మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## 3 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసి ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు 3 కోట్లు వ్యయంతో సీ.సీ రోడ్డు, డ్రైనేజీ, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి భూమి పూజచేసి పనులను ప్రారంభించడం జరిగినది. అదేవిధంగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు దడవాయులకు, హమాలీలకు, చాట కూలీలకు వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా బట్టలు పంపిణీ చేయడం జరిగినది. త్వరగా సీ.సీ రోడ్డు, డ్రైనేజీ కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులను పూర్తిచేసి ప్రజలకు, రైతులకు అందుబాటులో తీసుకొని రావాలి కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కురవ హనుమంతు, మాజీ జడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్ జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, రమేష్ నాయుడు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్స్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్స్, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం 68వ జయంతి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో స్థానిక ఇందిరా గాంధీ చౌరస్తా దగ్గర మండల ముదిరాజ్ సంఘం మరియు అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో జడ్చర్ల మాజీ శాసనసభ్యులు స్వర్గీయ ఎర్ర సత్యం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ ఎర్ర సత్యం సేవలు కొనియాడారు. ఆయన లేని లోటు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వాసులకు తీరని లోటు అని నాయకులు పేర్కొన్నారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగాలని నాయకులు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు. అఖిలపక్ష నాయకులు. అభిమానులు పాల్గొనడం జరిగింది.

# పెన్షన్, జిపిఎఫ్ అదాలత్‌లతో పెండింగ్ పెన్షన్,జి.పి.ఫ్ కేసుల సత్వర పరిష్కారం

- పదవి విరమణ పొందనున్న ఉద్యోగులకు సకాలంలో పెన్షన్ పేమెంట్ ఆర్డర్ అందించేందుకు చర్యలు
- పెన్షన్ పేమెంట్ ఆర్డర్, జిపిఎఫ్ ఫైనల్ ప్రోసెడింగ్స్ పంపిణీ
- ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్, తెలంగాణ చందా పండిత్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేసి పదవీ విరమణ పొందిన ఉద్యోగుల పెండింగ్ లో ఉన్న పెన్షన్, జిపిఎఫ్ ఫైనల్ విత్ డ్రాయల్ కేసుల సత్వర పరిష్కారానికి పెన్షన్ ఆదాలత్ నిర్వహించి పరిష్కరించడం జరుగుతుందని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ తెలంగాణ చందా పండిత్ అన్నారు. శుక్రవారం మహబూబ్ నాగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో అకౌంటెంట్ జనరల్ (ఏఅండ్ఈ), కలెక్టరేట్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెన్షన్, జి.పి.ఫ్ అదాలత్‌లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయితో కలసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవి విరమణ పొందిన ఉద్యోగులకు పెన్షన్లు, జిపిఎఫ్ అందచేతలో ఏమైనా సందేశాలు ఉంటే అదాలాత్ లలో నివృత్తి చేసుకోవాలని సూచించారు. పదవి విరమణ పొందిన ఉద్యోగుల పెన్షన్ పత్రాలు, సాధారణ భవిష్య నిధి పత్రాలు అందిన వెంటనే అట్టి పత్రాలను పరిశీలించిన పిదప మంజూరు ఉత్తర్వులు అందించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖలలో పదవి విరమణ పొందిన ఉద్యోగులకు పెన్షన్,జి పి.ఫ్ ఫైనల్ విత్ డ్రాయల్ ఉత్తర్వులు అందేలా ప్రత్యేక దృష్టి పెట్టమని ఆమె పేర్కొన్నారు. పెన్షన్,జి.పి.ఎఫ్ అదాలత్ లు ఉమ్మడి మహబూబ్ నగర్ కు జిల్లాకు సంబంధించి మహబూబ్ నగర్ కలెక్టర్ కార్యాలయం లో నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.ఇది వరకు రంగా రెడ్డి,హైద్రాబాద్ జిల్లాల్లో పెన్షన్,జి.పి.ఫ్.అదాలత్ లు నిర్వహించినట్లు తెలిపారు. ద్వారా పదవి విరమణ పొందిన ఉద్యోగుల పలు సమస్యలు, సందేహాలు ఏమైనా ఉంటే తెలపాలని సూచించారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ పింఛన్ ప్రభుత్వ ఉద్యోగుల హక్కు, పదవి విరమణ చేసిన రోజున ఉద్యోగులకు పెన్షన్ ఉత్తర్వులు అందేలా చూడాలని అన్నారు.ఉద్యోగ బాధ్యత లతో పాటు ఆర్థిక నిర్వహణ కూడా ముఖ్యమని కలెక్టర్ అన్నారు. అదేవిధంగా పెన్షన్ అదాలత్ ఏర్పాటు చేసి పెన్షన్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. జిల్లాలోని శాఖాధికారులు ఉద్యోగులు పదవీ విరమణ చేసిన వారి యొక్క పెన్షన్ పత్రాలు, జిపిఎఫ్ ఫైనల్ పత్రాలు సత్వరమే క్రమ మార్గంలో ఏజీకి పంపించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్నటువంటి పెన్షన్ సమస్యలను పెన్షన్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలని సూచించారు. 116 ప్రభుత్వ శాఖల నుండి అధికారులు, 50 మంది పెన్షనర్ లు,28 మంది చందా దారులు , పెన్షనర్ ఆసోసియేషన్ ప్రతినిధులు హాజరయ్యారు. అనంతరం ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ తో కలిసి 20 మందికి పెన్షన్ మంజూరు పత్రాలు,16 జిపిఎఫ్ ఆథరైజేషన్ ప్రొసీడింగ్స్‌లను పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు అందజేశారు. 10 పెండింగ్ పెన్షన్ కేసులను పరిష్కరించారు. పెన్షన్,జి.పి.ఫ్,అకౌంట్ సంబంధిత సమస్యలపై వర్క్ షాప్ నిర్వహణ ఉదయం పెన్షన్ అదాలత్ తర్వాత మధ్యాహ్నం పెన్షన్, జి.పి.ఎఫ్ ,అకౌంట్ సంబంధిత సమస్యలపై వర్క్ షాప్ నిర్వహించారు.ఈ వర్క్ షాప్ లో పెన్షన్ మంజూరు అధికారులు,పెన్షన్ జారీ,పంపిణీ అధికారులకు మార్గదర్శకాలు వివరించి అవగాహన కలిగించారు.అకౌంట్ సంబంధిత సమస్యలు చేసే తప్పుల గురించి వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ (అకౌంట్స్ అండ్ విఎల్‌సి) నరేష్ కుమార్,డిప్యూటీ అకౌంటెంట్ జనరల్(ఎన్ టైటిల్ మెంట్స్) అభయ్ అనిల్ సోనార్కర్, వనపర్తి అదనపు కలెక్టర్ లోకల్ బాడిస్ యాదయ్య, గద్వాల అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ నర్సింగ రావు, ఉమ్మడి జిల్లాకు చెందిన వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాకు రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షులు, రామచంద్ర రావు, యం.పి డీకే అరుణ రాక



**మక్తల్ మేజర్‌న్యూస్:** నేడు జిల్లాకు బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షులు రామచంద్రరావు, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ వస్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బండ లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని సంగంబండ గ్రామంలో బీజేపీ సీనియర్ నాయకులు బలరాంరెడ్డి ఇంటి ఆవరణలో మక్తల్ మండలం రూరల్ బీజేపీ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పత్రికా విలేకరుల సమావేశానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణ బీజేపీ నూతన రథసారథి రామచంద్ర రావు మొదటి సారిగా నారాయణపేట జిల్లాకు నేడు సాయంత్రం 4 గంటలకు వస్తున్న శుభసందర్భముగా అదేవిధంగా ఎంపీ డీకే అరుణ కూడా రానున్నడంతో మక్తల్ నియోజక వర్గంలోని భూత్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, వివిధ కార్యదర్శులు, శక్తికేంద్రాల ఇంచార్జులు, సీనియర్ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలనీ బీజేపీ కుటుంబ సభ్యులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాగనూర్ కృష్ణ, ఉట్కూర్, నర్వ మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప, చంద్రశేఖర్ గౌడ్ అజిత్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు నర్శిమ్మ రెడ్డి, మాగనూర్ కౌన్సిల్ సభ్యులు మల్లేష్, జయానంద్ రెడ్డి, రాఘవేందర్, తిమ్మప్ప, సత్యం, సురేష్, యాదవ రెడ్డి బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులు చూసి పార్టీలో చేరా గోపాల్ యాదవ్



**మహబూబ్నగర్, మేజర్ న్యూస్ :** మహబూబ్నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులు చూసి కాంగ్రెస్ పార్టీలో తిరిగి చేరానని టిఆర్ఎస్ పార్టీ మాజీ రైతు సంఘం ఛైర్మన్ గోపాల్ యాదవ్ అన్నారు శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎలాంటి షరతులు లేకుండా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని వెల్లడించారు అనివార్య కారణాలవల్ల తాను అప్పట్లో టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని ప్రస్తుతం ఎమ్మెల్యే ఎన్నో శ్రీనివాస్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులు చేసి ఎలాంటి షరతులు లేకుండా కేవలం కాంగ్రెస్ పార్టీ మీద ప్రేమతో పార్టీలో చేరుతున్నానని ఆయన అన్నారు గతంలో టిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు మీడియా సమావేశాల్లో కాంగ్రెస్కు వ్యతిరేకంగా మాట్లాడినందుకు ఆయన క్షమాపణలు చెప్పుకున్నారు కాంగ్రెస్ పార్టీ విజయాలకు తోడ్పడతారని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

వనపర్తి జిల్లా :
పాన్‌గల్, పెబ్బేరు, ఖిల్లఘణపురం, కొత్తకోట, వీపనగండ్ల, వనపర్తి క్రైమ్, ఆత్మకూర్, ఏదుల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9948271112